కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 26, జూలై 2025 | 16 పేజీలు

మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో..



# ఎలుకల కలకలం

14మంది విద్యార్థులకు గాయాలు.. ఆసుపత్రికి తరలింపు..
తల్లిదండ్రుల ఆవేదన..






తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఏ దిక్కులేని అనాథ ఆశ్రమాలు అన్ని వర్గాల ప్రజల అండదండలతో ఆశించిన విధంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపులేనితనంతో ప్రశ్నించేవారు లేక గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతలేని ఆహార పదార్థాలతో పాటు చివరికి వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. అలాంటిదే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో గల మహాత్మ జ్యోతిరావుపూలే బిసి గురుకుల విద్యాలయంలో గడిచిన వారం రోజుల్లో 14మంది విద్యార్థులను ఎలుకలు ఇష్టారితిగా కోరికిన సంఘటన శుక్రవారం హుజురాబాద్ డివిజన్‌లో కలకలం రేపింది. గడిచిన వారం రోజుల్లో రెండు మూడు సార్లు కొంతమంది విద్యార్థులను రాత్రి వేళల్లో విద్యార్థులు పడుకున్నాక ఎలుకలు కాళ్లను, వేళ్లను కోరుకుతున్నాయని, పాఠశాల ఉపాధ్యాయులకు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

2వ పేజీలో...

2 లో..

## పేదోళ్ల కల
# నెరవేరిన వేళ..



- గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అందని రేషన్ కార్డులు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హుల ముందుకు రేషన్ కార్డులు..
- తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంది..
- రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ మార్పులు, చేర్పులకు అవకాశం..
- కొడిమ్యాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

2వ పేజీలో...

కొడిమ్యాల, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు అందజేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో అర్హులైన వారికి మంజూరైన 1714 తెల్ల రేషన్ కార్డులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తికి ఒక సంక్షేమ పథకం అందాలంటే రేషన్ కార్డు కావాలని కాబట్టి రాష్ట్రంలో గత పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేయలేదని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తున్నదని అన్నారు.



## రోగులు ప్రభుత్వ
# ఆసుపత్రులు వినియోగించుకోవాలి

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్...
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ..
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి
- వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ధర్మపురి ఎఫ్.ఆర్.ఓ
# వంగ శ్రీనాథ్ పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు

బీర్ పూర్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామానికి చెందిన బోడ సాగర్ గిరిజన ఎస్టీ లంబాడ కులానికి చెందిన అతను,వ్యవసాయం చేసుకునే భూమి లో పెంచు తున్నటువంటి మామిడి చెట్లను ఇతర పంటలను సాగు చేసుకున్నటువంటి చెట్లను , తను నివాసం ఉండే ఇంటిని ధ్వంసం చేసి, నీటిపారుదల పైపులను పూర్తిగా ధ్వంసం చేసి పడేశారని ధర్మపురి ఎఫ్.ఆర్.ఓ వంగ శ్రీనాథ్ వ్యక్తిగతంగా తీసుకొని అధికార దుర్వినియోగనికి పాల్పడి మామిడి చెట్లను పంటను, ధ్వంసం చేశారని అంతేకాకుండా తప్పుడు సాక్షాధారాలను సృష్టించి కేసులు పెట్టి మానసికంగా భౌతికంగా వ్యక్తిగతంగా సామాజికంగా భయభ్రాంతులకు గురి చేసి ఇబ్బందులకు గురిచేసి వేధిస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పి బోడసాగర్ బీర్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేసి కేసు బుక్ చేసినట్టు ఫిర్యాదుదారుడు వివిధ వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేశారు.

2వ పేజీలో...

# పేదోళ్ల కల నెరవేరిన వేళ..

**గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అందని రేషన్ కార్డులు**

**ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హుల ముందుకు రేషన్ కార్డులు..**

**తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంది..**

**రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ మార్పులు, చేర్పులకు అవకాశం..**

**కొడిమ్యాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు అందజేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో అర్హులైన వారికి మంజూరైన 1714 తెల్ల రేషన్ కార్డులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తికి ఒక సంక్షేమ పథకం అందాలంటే రేషన్ కార్డు కావాలని కాబట్టి రాష్ట్రంలో గత పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేయలేదని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అందులో భాగంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు మహాలక్ష్మి శ్రీ పథకం అందించి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నదని మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని రేషన్ కార్డు లేని వారు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం వీలు కల్పిస్తుందని అంతేకాకుండా ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరిస్తుందని అనంతరం అర్హత గలవారికి రేషన్ కార్డు మంజూరు చేయబడుతుందని తెలియజేశారు. రేషన్ కార్డు మంజూరైన వారికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తుందని అందులో భాగంగా రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు నూతనంగా కొత్త కార్డు నమోదు చేసుకోవడానికి మీసేవ లేదా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని రేషన్ కార్డు నమోదు కాని వారు అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి అందజేస్తామని నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, సంబంధిత అఅధికారులు, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజనర్సింగరావు, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, మల్యాల ఎఎంసి డైరెక్టర్ పాపిరెడ్డి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లేశం, భూషణ్ రెడ్డి ముమ్మడి స్వామి, పాషపు కిషన్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఎఫ్.ఆర్.ఓ వంగ శ్రీనాథ్ పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు....

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామానికి చెందిన బోడ సాగర్ గిరిజన ఎస్టీ లంబాడ కులానికి చెందిన అతను,వ్యవసాయం చేసుకునే భూమి లో పెంచు తున్నటువంటి మామిడి చెట్లను ఇతర పంటలను సాగు చేసుకున్నటువంటి చెట్లను , తను నివాసం ఉండే ఇంటిని ధ్వంసం చేసి, నీటిపారుదల పైపులను పూర్తిగా ధ్వంసం చేసి పడేశారని ధర్మపురి ఎఫ్.ఆర్.ఓ వంగ శ్రీనాథ్ వ్యక్తిగతంగా తీసుకొని అధికార దుర్వినియోగనికి పాల్పడి మామిడి చెట్లను పంటను, ధ్వంసం చేశారని అంతేకాకుండా తప్పుడు సాక్షాధారాలను సృష్టించి కేసులు పెట్టి మానసికంగా భౌతికంగా వ్యక్తిగతంగా సామాజికంగా భయభ్రాంతులకు గురి చేసి ఇబ్బందులకు గురిచేసి వేధిస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పి బోడసాగర్ బీర్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేసి కేసు బుక్ చేసినట్టు ఫిర్యాదుదారుడు వివిధ వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేశారు. ఈ విషయంపై ఎస్.ఐ రాజు ని వివరణ కోరగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది నిజమేనని కేసు పై దర్యాప్తు జరుగుతున్నట్టు నిజా నిజాలు ఏంటి అనేది దర్యాప్తు పూర్తయిన తర్వాత తెలుస్తుంది అని తెలిపారు. ఈ కేసు విషయమై ఫిర్యాదుదారుడు గత కొన్ని రోజులగా నిర్వీరమంగా పోరాడుతున్నట్టు తను ఎటువంటి తప్పు చేయలేదని నిరూపించుకో వడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఫిర్యాదుదారుడు 2020 సంవత్సరం నుండి 2025 మే 31 వరకు ధర్మపురి అటవీ క్షేత్రాధికారి (రేంజర్) వంగ శ్రీనాథ్ రాజకీయ ప్రోద్భలంతో అధికార దుర్వినియోగంతో తను చేస్తున్న తప్పులకు ఎదురు తిరిగినందుకు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తూ దొంగ కేసులు తో వేధిస్తున్నట్టు ఎఫ్.ఐ.ఆర్లో కంప్లేట్ ఇచ్చానని ఫిర్యాదుదారుడు వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేశాడు. ఎటువంటి తప్పు చేయని తన మీద కక్ష సాధిస్తున్న ఎఫ్ ఆర్ ఓ పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని నిజానిజాలను ప్రజలకు తెలియపరచాలని ఏ తప్పు చేయని తనలాంటి అనగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని చట్టంపై నమ్మకం ఉందని నిర్దోషిగా నిరూపించుకుని తను ఏ తప్పు చేయలేదని తెలియజెప్పడానికి న్యాయపరంగా పోరాడుతూ కంప్లైంట్ చేశానని అదే తన ఉద్దేశమని ఫిర్యాదు దారుడు పేర్కొంటున్నాడు.

# రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు వినియోగించుకోవాలి

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**కలెక్టర్ సత్యప్రసాద్...**

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచర..**

**సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి**

**వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర సత్య ప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రాసవాలు జరిపేలా చూడాలని వైద్య అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లు సమయపాలన పాటించాలి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.

# రేషన్ కార్డులు పంపిన నిరంతర ప్రక్రియ

**రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం**

**పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

రాష్ట్రంలో రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని ,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజిల్లాలో నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక బి ఎల్ ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 11,415 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి శ్రీ, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్సైట్లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఆశించిన మేర జరగలేదని ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందని అన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు.. దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల్ మేరకు ఈ రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని, ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో.. ఎలుకల కలకలం..

**14మంది విద్యార్థులకు గాయాలు..**

**ఆసుపత్రికి తరలింపు..**

**తల్లిదండ్రుల ఆవేదన..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఏ దిక్కులేని అనాథ ఆశ్రమాలు అన్ని వర్గాల ప్రజల అండదండలతో ఆశించిన విధంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపులేనితనంతో ప్రశ్నించేవారు లేక గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతలేని ఆహార పదార్థాలతో పాటు చివరికి వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. అలాంటిదే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో గల మహాత్మ జ్యోతిరావుపూలే బిసి గురుకుల విద్యాలయంలో గడిచిన వారం రోజుల్లో 14మంది విద్యార్థులను ఎలుకలు ఇష్టారితిగా కోరికిన సంఘటన శుక్రవారం హుజురాబాద్ డివిజన్లో కలకలం రేపింది. గడిచిన వారం రోజుల్లో రెండు మూడు సార్లు కొంత మంది విద్యార్థులను రాత్రి వేళల్లో విద్యార్థులు పడుకున్నాక ఎలుకలు కాళ్లను, వేళ్లను కోరుకుతున్నాయని, పాఠశాల ఉపాధ్యాయులకు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. బుధవారం రాత్రి 6గురు విద్యార్థులను ఎలుకలు కరువగా గురువారం ఉదయం ఎలుకలు కరిసిన ఆరుగురు విద్యార్థులతో పాటు మరికొంత మంది విద్యార్థులను గురుకుల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వ్యాక్సిన్ ఇప్పించారు. ఈ విషయం ఆలస్యంగా శుక్రవారం బయటకు పొక్కినప్పటికి ఎలుకల కాటుకు గురైన వారిలో ఎనిమిదోవ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్వంత్, సాయిచరణ్, కౌశిక్, అక్షిత్, సృజన్, తొమ్మిదోవ తరగతికి చెందిన రక్షిత్లు ఎలుకలు కాటుకు గురైన వారిలో ఉన్నారు. ఎలుకలు విద్యార్థులను కరిచాయన్న వార్త పట్టణంలో వ్యాపించడంతో పట్టణానికి చెందిన ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మరికొందరు నాయకులు పాఠశాలకు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటున్న గదులు, వంటగదులు, విద్యార్థులు నిద్రిస్తున్న పడక గదులను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని అపరిశుభ్రత వల్ల గురుకులంలో పట్టపగలే ఎలుకుల గదులలో విరావిహారం చేస్తున్నాయని బండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేసారు. జరిగిన సంఘటనపై గురకులం ప్రిన్సిపల్ రాణిని శ్రీనివాస్ పలువురు నాయకులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. గురుకులాల చుట్టు రైస్మిల్లులు, పౌల్ట్రిఫాంలు ఉన్నాయని, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా లేవని ఈ కారణంగానే ఎలుకలు అధికంగా ఉన్నాయని శ్రీనివాస్ అన్నారు. ప్రిన్సిపల్ రాణి వివరణ ఇస్తూ.. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదంలేదని, ఆరుగురు విద్యార్థులను ఎలుకలు కరిచినట్లు గుర్తించామని, మరో ముగ్గురిని కరిచినట్లు అనుమానం ఉండడంతో అందరిని ఆసుపత్రికి తీసుకెళ్లి వ్యాక్సిన్ వేయించినట్లు ప్రిన్సిపల్ రాణి తెలిపారు. విద్యార్థులను కరిచిన గదుల్లో ఎలుకల బోన్లు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. హుజురాబాద్ మున్సిపల్ అధికారులు సైతం పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులను ఎలుకలు కరిచాయన్న సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు హాస్టల్ వద్దకు, ఆసుపత్రికి వెళ్లి ఆవేదన వ్యక్తం చేసారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కరిచాయన్న సమాచారం మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు గురుకులాల అధికారి తిరుపతి రెడ్డి, కరీంనగర్ ఆర్సివో ఆలేఖ్య, ఇంచార్జి డిప్యూటి డిఎంఆడ్హెచ్వో డాక్టర్ శ్రావణ్కుమార్, హుజురాబాద్ సిడిపివో సుగుణ, హెచ్ఈవో విజేందర్రెడ్డి, వైద్య సిబ్బంది గురుకుల పాఠశాలను సందర్శించారు. శనివారం గురుకుల పాఠశాలలో వైద్య శిభిరం నిర్వహించి అన్ని పరీక్షలు చేస్తామని డాక్టర్ శ్రావణ్కుమార్ తెలిపారు.

# పుట్ట మధు స్వార్థం కోసమే సాయాలు..!

**-ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటు..**

**-దుద్దిళ్ల కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం**

**-కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ధ్వజం**

*కాటారం, జూలై 25, ప్రభాతవార్త*



పుట్ట మధు కేవలం స్వార్థం కోసమే సాయాలు చేస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. గురువారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఇట్టి కార్యమాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ నాయకుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి పుట్ట మధు కాటారం మండలంలోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేసి మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీను బాబుల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మంథని ప్రజలు నిన్ను నమ్మి నీ మోసపూరిత హామీలతో గెలిచి మీ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి సహాయం చేయకుండా, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం శ్రీధర్‌బాబు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉండి మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మీద అసంస్కారంగా మాట్లాడటం సరికాదన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకి వారి తాతల కాలం నుండే కొన్ని వందల ఎకరాలు పేద, దళిత కుటుంబాలకు దానం చేశారని, వారు కుడి చేతితో సహాయం చేస్తే ఎడమ చేతికి తెలియదని, మీరు ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గతంలో మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండి ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు ని గాలికి వదిలేసి వేల ఆస్తులను అక్రమంగా సంపాదించుకొని నేడు చిలుక పలుకులు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాట మాటికి స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు గురించి సంస్కారహీనంగా ఆరోపణను చేయడం, నీ రాజకీయ ప్రస్థానంలో శ్రీపాదరావు వెంట ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకొని, వారి అకాలమరణం తర్వాత నీ స్వార్ధ రాజకీయాల కోసం ఆ మహా నాయకుని గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. పేద బిడ్డనని, అటుకులు తింటూ బ్రతుకుతున్న అని చెప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి కోట్లతో కోటలు కట్టుకున్నావన్నారు. ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేస్తున్నాను అని చెప్పి మా మండలానికి చెందిన మా దళిత నాయకులతో సహాయం చేపిస్తున్నావన్నారు. ఇది కేవలం మీ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే ఈ చిల్లర రాజకీయాలు అని అన్నారు. మరొక్కసారి మంత్రి శ్రీధర్‌బాబు గురించే కానీ శ్రీను బాబు గురించే కానీ, అజాత శత్రువు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు మీదే కానీ అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, రఘురాం, గద్దె సమ్మిరెడ్డి, గడవేని దేవేందర్ యాదవ్, కడారి విక్రమ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, జూకంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య**

*కాళేశ్వరం, జూలై 25, ప్రభాతవార్త*

కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి వాగు ఉప్పొంగి ఇటీవల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం విధితమే. ఈ సందర్భంగా శుక్రవారం చంద్రుపల్లి వాగుని జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య సందర్శించి పరిశీలించారు. వాగు ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు వాహనదారులు దాటే ప్రయాణం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్, కారోబార్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగు మందులు స్ప్రే చేయరాదు..

**-మండల వ్యవసాయ అధికారణీ పూర్ణిమ**

*కాళేశ్వరం, జూలై 25, ప్రభాతవార్త*

సోమవారం వరకు వాతావరణ శాఖ సూచించిన భారీ వర్ష నమోదు ఉండడం మూలంగా మండలంలోని రైతులు పత్తి, వరి పంటలలో పై పాటు ఎరువులైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అదేవిధంగా పురుగు మందులు స్ప్రే చేయవద్దని కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాభావం ఉన్నప్పుడు స్ప్రే చేయడం వలన ఆ ఎరువుల న్యూట్రీయట్స్ రన్ ఆఫ్ అయి పంటకు అందకుండా వృధా కావడం జరుగుతుందని రైతులకు సూచించారు. వర్షాపాతం తగ్గిన తరువాత స్ప్రే చేయడం వలన దాని పనితనము, వృధా ఖర్చు తగ్గించ వచ్చని సూచించారు.

## నకిలీ విత్తనాల అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

*భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త*

ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో, విత్తనాలు అమ్మే షాప్ యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భూపాలపల్లి పోలీసులు హెచ్చరించారు. నకిలీ విత్తనాలు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. రైతుల జీవితాలతో ఆడుకునే నకిలీ విత్తన విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు అని అవసరమైతే అలాంటి వారి పై పి.డి యాక్ట్ వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడతాయి," అని భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ పోలీసు తెలిపారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో సరైన సర్టిఫికేషన్ ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి

*మహదేవపూర్, జూలై 25, ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్ ప్రిన్సిపాల్ నరసయ్య కళాశాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందుకి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. కాళేశ్వరం నుండి వచ్చే విద్యార్థులు బొమ్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద బస్సు ఆపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్వాయిపేట, పంకేన, అంబట్‌పల్లి, సూరారం విద్యార్థుల కోసం నేటి నుండి డిపో మేనేజర్ విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు గాను డిపోమేనేజర్ ఇందుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రతాపగిరి గుట్టను పరిశీలించిన అటవీ అధికారులు

*కాటారం, జూలై 25, ప్రభాతవార్త*

కాటారం అటవీ రేంజ్ పరిధిలోని ప్రతాపగిరి గుట్టను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, ఎఫ్‌డిఓ ఎం.సందీప్‌లు అటవీ శాఖ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించా రు. ఈసందర్భంగా అటవీ భాగంలో అడవి రోడ్డు, కల్వర్టులు, నీటి సదుపాయాల కొరకు ట్యాంకులు, సోలార్ విద్యుత్తు పరికరాలు ఇతరత్రా పనుల ప్రపోజల్ కొరకు తిరిగి చూడడంతో పాటు అమూల్యమైన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కాటారం అటవీ రేంజ్ అధికారిణీ జాడి స్వాతి, డిప్యూటీ రేంజ్ అధికారులు హెచ్.సురేందర్, శ్రీనివాస్, సెక్షన్ అధజకారి పోడేటి చంద్రశేఖర్, బీట్ అధికారులు మొయినోద్దీన్, రాజేందర్, అశోక్, సంజీవ్, బేస్ క్యాంప్ సిబ్బంది అంకూష్, డ్రైవర్లు గౌస్, రహీం, మహమూద్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బైక్ చోరీ కేసులో నిందితుడికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

*ధర్మపురి ప్రభాతవార్త*

గతేడాది క్రితం ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడైన గుర్రం కోటేశ్వరరావు కు 2 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 500 జరిమానా విధిస్తూ ధర్మపురి కోర్ట్ న్యాయమూర్తి ఏగి జానకి శుక్రవారం తీర్పునిచ్చారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో షబ్బీర్ అహ్మద్ బేగ్ అనే వ్యక్తి మే 14, 2024 రోజున ద్విచక్ర వాహనాన్ని రాత్రి వేళలో తన ఇంటి ముందు పార్కు చేయగా, మరుసటి రోజు బైక్ కనిపించకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది మహేష్ తో కలిసి విచారణ చేపట్టగా బైక్ దొంగిలించిన వ్యక్తి ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం కోటేశ్వరరావు అని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి కోర్టు కానిస్టేబుల్ మహేష్ సాక్షులను ప్రవేశపెట్టారు. దాంతో పబ్లిక్ న్యాయవాది తన వాదనలు వినిపించిన అనంతరం న్యాయమూర్తి జానకి నిందితుడికి జైలు శిక్షతో పాటు జరిమానాను విధిస్తూ తీర్పునిచ్చారు.

## గంజాయి పట్టివేత

*పెద్దపల్లి ప్రభాతవార్త*



పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు యువకుల నుంచి పెద్దపల్లి ఎస్ఐ నరేష్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, పోలీసు వారిని చూసి పారిపోతున్న రేకుర్తి గ్రామానికి చెందిన బండారి శివ కుమార్, జంగపల్లి రామ్‌చరణ్ అనే ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా సుమారు 5వేల విలువజేసే 199.15 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## ఉరివేసుకొని వృద్ధుడు మృతి

*జూలపల్లి,ప్రభాతవార్త:*



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దాడి మల్లయ్య మృతి చెందిన ఘటన చోటుచేసు కుంది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన దాడి మల్లయ్య గతంలో కరీంనగర్ లోని ఆదర్శనగర్ లో కిరాయి ఉంటూ కొత్తగా నిర్మిస్తున్న బిల్డింగ్స్ కి నీటిని కొడుతూ ఉండేవాడు అని మృతుడి కొడుకు పెద్ద మల్లయ్య తెలిపారు. మా తండ్రికి అప్పుడప్పుడు కడుపు నొప్పి వస్తూ ఉండేదని మా కుటుంబ సభ్యులకు చెప్పేవారని చికిత్స చేయించుకోమని అడుగుతుంటే ఉప్పు నీరును తాగుతూ వేడి నీటిలో కలుపుకొని సోడాలు తాగుతూ ఉండేవాడని, గత నెల రోజుల నుండి తనకి చాలా కడుపునొప్పి ఎక్కువ కావడంతో కరీంనగర్లోని ఇల్లు ఖాళీ చేసి, పెద్దాపూర్ గ్రామంలోనే ఉంటున్నాడని తెలిపాడు. అప్పుడప్పుడు కడుపునొప్పి ఎక్కువగా వస్తుందని చెప్తూ తనలో తానే బాధపడుతూ ఉండేవాడని చికిత్స చేద్దాం రమ్మని అడిగితే వేడి నీళ్ళు ఉప్పు నీరు తాగి ఉంటానని, నిన్న రాత్రి కడుపునొప్పి తో బాధపడుతూ 25/07/2025 రోజు ఉదయం 6 గంటల 20 నిమిషాలకు కరీంనగర్ వెళ్తున్నానని చెప్పి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వెళ్లే దారిలో గంగమ్మ గుడికి సమీపంలో తుమ్మ చెట్టుకి ఉరివేసుకొని మృతి చెందాడని మా గ్రామస్తులు అయిన కంపెల్లి అక్షిత్ తెలుపగా, నేను నా కొడుకు దాడి గణేష్ వెళ్లి చూసేసరికి నా తండ్రి దాడి మల్లయ్య ఉరివేసుకొని చనిపోయి వేలాడుతున్నాడు. నా తండ్రి కడుపునొప్పి బాధతో జీవితం పై విరక్తితో మృతి చెందాడని మృతుని కొడుకు పెద్ద మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.

## యూసుఫ్ నగర్‌లో డిప్యూటీ డిఎంహెచ్ఓ పర్యటన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో గత వారం రోజులుగా డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గ్రామంలోని పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వ్యక్తిగత శుభ్రత తో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన మెడికల్ క్యాంపును సందర్శించి పలువురికి రక్త పరీక్షలు నిర్వ హించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డెంగీ జ్వరాలు రాకుండా ప్రజలకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, గ్రామ పంచా యతీ కార్యదర్శి పృథ్వీ, హెల్త్ సూపర్వైజర్ ధనుంజయ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరుట్ల మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 16 వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వార్డులో ఇంటింటా తిరుగుతూ ఇంటి పరిసరాల్లో ఉండే వస్తువులలో నీటి నిల్వలను తీసివేయాలని అవగాహన కల్పిస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్, ఆర్పీ పావని ,ఆశా వర్కర్ కంబ రాధిక, బలిజ శివప్రసాద్ పాల్గొన్నారు.

## డ్రై డే నిర్వహణ తప్పనిసరి

-- ఎంపిడివో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామపంచాయతి పరిధిలోని పలు గృహాలలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతి సిబ్బందితో కలిసి డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బాబు ప్రతి మంగళ, శుక్రవారాలలో తప్పనిసరిగా మండలంలోని అన్ని గృహాలలో డ్రై డే నిర్వహించుకోవాలని సూచించారు. డ్రై డే రోజున గృహ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత గోళాలు, పాత ఉపయోగించని కుండలు, మట్టి పెంకులు, కొబ్బరి చిప్పలు, పాత కూలర్ల వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో వాడవాడలా ఫాగింగ్ చేయించాలని, డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో తరచుగా ఆయిల్ బాల్స్ వేయించాలని గ్రామపంచాయతి కార్యదర్శులకు సూచించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు కృషి చేయాలని ఎంపిడివో బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి అరుణ్, ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామపంచాయతి సిబ్బంది, పంచాయతి కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి

**మేడిపల్లి భీమారం, ప్రభాతవార్త :** భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా సమయంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని మేడిపెల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు న్నాయని అవసరమైతే తప్ప బయటకి రాకూడదన్నారు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా





ఉండాలని, విద్యుత్ స్తంభాలకు, పరికరాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనదారులు రోడ్డు మీద అత్యంత వేగంగా ప్రయాణించరాదని, రోడ్డు మీద నిలువ ఉన్న నీటి యొక్క లోతును గమనించి ప్రయాణించాలన్నారు. అజాగ్రత్తగా కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదని, చేపలు పట్టువారు, పశువులను మేపడానికి బయటకి వెళ్లేవారు ముఖ్యంగా గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం సమయంలో చెట్ల కింద ఉండడం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళినప్పుడు కరెంటు మోటర్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని, అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని తెలిపారు..

## రాజకీయ పార్టీలతో సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గం రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డిఓ దివాకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, పార్టీల నాయకులకు రఫీ, సుతారి రాములు, చెన్న విశ్వనాథం లతోపాటు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘ వ్యాపారులతో సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ స్వర్ణకార సంఘ వ్యాపారులతో మెట్పల్లి డిఎస్పి ఏ. రాములు ఆధ్వర్యంలో అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జ్యువెల్లరీ షాపులో జరిగినటువంటి దొంగత నాలు, కోరుట్ల పట్టణంలో ఉన్న జ్యువెల్లరీ షాపు వాళ్ళు, వారు తీసుకోవాల్సి న, జాగ్రత్తలు, సలహాలు, సూచనలను తెలిపారు. సెక్యూరిటీ బాగుంటేనే వాళ్ళ వ్యాపారం అంతా బాగుంటుందని, దానికి ప్రతి ఒకరు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి లతోపాటు జ్యువెల్లరీ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో ప్రారంభమైన శ్రావణ సప్తహా ఉత్సవాలు

**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం శ్రావణ సప్తాహ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈనెల 31 వరకు నిర్వహించే ఉత్సవాల సందర్భంగా, అర్చకులు ఆధ్వర్యంలో ఆలయంలో శ్రీ స్వామివార్లకు ప్రతిరోజు పంచామృత అభిషేకాలు సహస్రనామార్చన పట్టు వస్త్రాలు అలంకరణ అమ్మవారికి అభిషేకాలు కుంకుమార్చన వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉదయం అభిషేకాలు సహస్రనామార్చన సాయంత్రం వివిధ రకాల వాహనాలపై స్వామివారి సేవలు నిర్వహిస్తారు, శుక్రవారం మొదటి రోజు ఆలయంలో ప్రత్యేకించి ఏర్పాటుచేసిన వేదికపై ఉత్సవ మూర్తులకు అలంకరణ జరిపి, కొండల రాయుడి కొండపై అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రణవ ధ్వజం ఆవిష్కరించారు, ఆలయంలో శ్రీ స్వామి వాళ్లకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు అర్చకులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## వైభవంగా శ్రావణ మాస రుద్రాభిషేకం ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని జవహర్ రోడ్ నందు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో శివునికి అభిషేకం, అన్నపూజ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యావాచనం చేసి ప్రధానకలశ స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లాడి ప్రవీణ్, తాటికొండ ఆంజనేయులు, చిత్రాల వినోద్, భక్తులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇటీవల కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ జి.రవీందర్ ను కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మండలోజు పవన్ కుమార్ , ఉపాధ్యక్షులు వనతడుపుల మారుతి , సహాయ కార్యదర్శి బెజ్జారపు సత్యం, వనతడుపుల నాగరాజు, గుండోజి మురళీకృష్ణ , గుండోజి మనోహర్ , తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయం శ్రావణమాసం వేడుకలు ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవా లయంలో శుక్రవారం శ్రావణ మాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి గాజులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా



ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, పురుషోత్తం, కోటగిరి మహేష్, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వర్‌రావు, చిలుక గంగాధర్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపేరంబుదూరి శ్రీనివాస్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు పెట్రోలింగ్‌తో ప్రజలలో భద్రతభావం పెంపొందుతుంది

¿ అర్ధరాత్రి సమయం లో నిఘా మరింత పటిష్టం

¿జిల్లా ఎస్పీఅశోక్ కుమార్

¿అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అదికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అర్ధరాత్రి సమయంలో సమర్ధవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష ్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా



చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరించి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోంది అన్నారు. అలాగే, అనుమానాస్పద , అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన

బీర్ పూర్ ప్రభాతవార్త



రైతుల్లో సమర్ధవంతమైన ఎరువుల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారిచే నానో జూరియా మరియు నానో డీఏపీపై ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం రోజున సారంగాపూర్ మండలంలో కోనాపూర్ లో బీర్పూర్ మండలాల్లో నిర్వహించినట్టు ఏవో ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువుల ప్రాముఖ్యత వాటి ప్రయోజనాలు వాడే విధానం పంటలపై చూపే ప్రభావం తదితర అంశాలపై రైతులకు విపులంగా వివరణ ఇవ్వడం జరిగిందని సంప్రదాయ ఎరువులతో పోలిస్తే నానో యూరియా మరియు నానో డీఐపీ ద్వారా అధిక ప్రభావం కలుగుతుందని మట్టిలో పోషక పదార్థాల నిల్వకు భంగం కలగకుండా వ్యవసాయ ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నానో టెక్నాలజీ ఆధారంగా తయారుచేసిన నానో యూరియా మరియు నానో డీఏపీ ఎరువులు పంటల పుష్కల దిగుబడి కి తోడ్పడుతాయని వీటిని తక్కువ మోతాదులో వాడటం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇకనుండి ప్రతి ఏ ఈ ఓ క్లస్టర్ పరిధిలో ఈ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధునిక ఎరువుల వినియోగాన్ని అవలంబించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఈ పద్ధతిలో నేరుగా పంటలపై స్ప్రే చేయడం ద్వారా నానో ఎరువుల పనితీరు రైతులకు చూపించడం జరిగిందని రైతుల నుండి మంచి స్పందన లభించిందని ఈ కార్యక్రమము నానో ఎరువులపై అవగాహన పెంచే దిశగా ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తారణ అధికారులు శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొని ప్రదర్శనను వీక్షించారు.

## నేడు బీర్పూర్ మండలంలో సంజయ్ కుమార్ పర్యటన

బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఈరోజు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పర్యటన మండలంలో ఉంటుందనిఉదయం 10 గంటలకు చిత్రవేణి గూడెం లో స్కూల్ పునః ప్రారంభం,11 గంటలకు ఇందిరా నగర్ (నరసింహుల పల్లె) ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ 11:30కి బీర్ పూర్ రైతు వేదికలో నూతన తెల్ల రేషన్ కార్డులు పంపిణీ ,సీఎం సహాయ నిధి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ ఉంటుందని తెలిపారు.

## బ్యాడ్మింటన్ వూడేన్ ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన అదనపు కలెక్టర్ ,జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2025 జూలై 25 శుక్రవారం రోజున రూ.36.50 లక్షల విలువ కలిగిన బ్యాడ్మింటన్ వూడేన్ ఇండోర్ స్టేడియంను బి ఎస్ లత అదనపు కలెక్టర్ జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ప్రారంభించారు వూడేన్ బ్యాడ్మింటన్ క్రీడా కోర్టులను పే అండ్ ప్లే పథకం క్రింద జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించుటకు క్రీడాకారులకు అనుసంధానం చేశారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఆసక్తి కలిగిన విద్యార్థి క్రీడాకారులు సీనియర్ క్రీడాకారులు ఉద్యోగ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డా. కోరుకంటి రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 27న గ్రామం పాలనాధికారి రాత పరీక్షలు

**గంట ముందే పరీక్ష హాల్లోకి ప్రవేశం**

**హాల్ టికెట్లు సూచించిన నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

చీఫ్ కమీషనర్, భూ పరిపాలన శాఖ, హైదరాబాద్, తెలంగాణ ఆదేశముల ప్రకారం 2025 జూలై 27 ఆదివారం రోజున ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు నిర్వహించే గ్రామ పాలన అధికారి రాత పరీక్ష జగిత్యాల జిల్లాలోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి.జి.బ్లాక్ రూసా బిల్డింగ్ ధర్మపురి రోడ్ జగిత్యాల యందు నిర్వహించడం జరుగుతుంది అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా పరీక్ష హాలులోకి అనుమతించడం జరుగుతుందని అభ్యర్థులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని రావాలి అని అభ్యర్థులు హాల్ టికెట్ పైన ఫోటో అతికించి వారు పనిచేయు కార్యాలయ అధికారి గెజిటెడ్ సంతకం తో పాటు ముద్ర ఫోటో పైన వచ్చు విధంగా చేయించుకోవాలి అని అభ్యర్థులు హాల్ టికెట్లని సిసిఎల్ ఏ వెబ్ సైట్ హెచ్ టి టి పి ఎస్://సి సి ఎల్ ఏ. తెలంగాణ.జి ఓ వి. ఇన్/ఎంప్లాయి డీటెయిల్స్.డిఓ నుండి డౌన్లోడ్ చేసుకోవాలి అన్నారుఅభ్యర్థులకు పరీక్ష కేంద్రానికి సంబందించిన సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ నెంబరు. 9949317615 కి కార్యాలయ పని వేళలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల వరకుసంప్రదించాలని అభ్యర్థులు హాల్ టికెట్ నందు సూచించిన నియమాలు తప్పనిసరిగా పాటించాలి పాటించాలన్నారు

## వృద్ధుల సంరక్షణకు ఆర్డీవో ఆదేశాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కొడుకులు,కోడళ్లు తమను పోషించక పోగా,తమ పేరు మీద పట్టా ఉన్న 10 ఎకరాల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని , ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కస్తూరి రాజం,యశోదలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కొడుకులు నాగరాజు,వెంకట రమణ లు ప్రతి నెల తల్లిదండ్రుల పోషణకు చెరి రూ.3 వేలు ఇవ్వాలని,ఆ తల్లిదండ్రులకు తమ స్వగృహంలోనే నివసించుటకు,కుమారుల నుంచి తగు రక్షణ కల్పించాలని సారంగపూర్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ.కి ,తహసీల్దార్ లకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సె లింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ , వేముల దేవరాజం,తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## పి. ఎం. శ్రీ బీర్పూర్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న జపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గారి ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కొరకు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఇందులో పాఠశాల నుండి చెరు పూరి రేవంత్ యాదవ్ 4 వ తరగతి విద్యార్థి మండల స్థాయి క్రీడలో 9 విభాగాలలో హైట్, వెయిట్ , ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్, 10.6 రన్నింగ్ మీటర్లు, 30 మీటర్ల పరుగు పందెం, బ్రాడ్ జంప్, 810 మీటర్ల రన్నింగ్, మండల స్థాయిలో పాల్గొని ఎంపికై, అలాగే జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్రస్థాయి క్రీడలలో 9 విభాగాల్లో పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గురువారం రోజు విద్యార్థి రేవంత్ యాదవ్ ను ప్రోత్సహించి అభినందించి స్పోకెన్ ఇంగ్లీష్ బుక్ ను బహుమతిగా ఇవ్వడం జరిగిందని అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశామని తెలిపారు. విద్యార్థులకు చదవడంతో పాటు శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉండడానికి క్రీడలు చాలా అవసరమని క్రీడల ప్రాధాన్యత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మరియు చక్రం లక్ష్మణ్ పిడి, మరియు మంజుల పిడి గారు విద్యార్థులకు అవగాహన చేశారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, జెడ్ పి హెచ్ ఎస్ తుంగూరు చక్రం లక్ష్మణ్ ఫిజికల్ డైరెక్టర్, జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ ధరణి మంజుల ఫిజికల్ డైరెక్టర్, పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, బోగ నాగరాణి ,బి. స్వరూప , షేక్ రజియా,బి .లలిత, బి. మోనిక, విద్యార్థి తల్లిదండ్రులు చెరు పూరి మహేందర్, పద్మ మరియు విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## మొదటి రోజు శ్రావణ మాసం అష్టలక్ష్మి దేవాలయంలో సందడి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్ష్మి ¿ దేవాలయంలో నిన్న శ్రావణమాసం మొదటి రోజు శ్రావణ మాసం సందడి కనిపించిందని మొదటి శుక్రవారం అమ్మవారికి గాజులతో అలంకారం జరిగింది. బ్యాచుల వారీగా సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. మహా హారతి తీర్థప్రసాద వితరణ జరిగింది. ఉదయం నుండి భక్తుల సందడి నెలకొంది. ఈకార్య క్రమంలో మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చిట్యాల, జూలై 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను పరామర్శించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులను కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది వివరాలను ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ల్యాబ్ కు వెళ్లి రోగుల వివరాలు, ప్రస్తుత సీజనల్ వ్యాధుల ను





రిజిస్టర్ పరిశీలించి, టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగి వివరాలు తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం వైద్యుల హాజరు పట్టిక, ఓపి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వాటి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ పై అవగాహన కల్పించాలని అన్నారు. జ్వర పీడితులను గుర్తించి, రెఫర్ చేయకుండా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలను అందించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే వారిపై శాఖ పోయినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంతి, జగన్నాధ రావు, వివేక్, అఖిల, క్రాంతి, వైద్య సిబ్బంది ఉన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చిట్యాల, జూలై 25 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోడెల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, నాయకులు పెరుమాండ్ల రవీందర్, పసుల శ్రీనివాస్, కోడెల రాజమల్లు, సదానందం, తాటిపల్లి శ్రీనివాస్, రజినీకాంత్, మృతుడి కుటుంబ సభ్యులు కోడల రవీందర్, రాంబాబు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు లీడర్ గా సుధాకర్ నియామకం

**భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కోర్టు ప్లీడర్ గా బొట్ల సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో జన్మించి, ప్రాథమిక విద్యను రేగొండ జడ్పీఎస్సీ స్కూల్లో పూర్తిచేసుకుని, ఇంటర్మీడియట్ ను వరంగల్ సిపిఎం లో చదివి డిగ్రీని కాకతీయ డిగ్రీ కాలేజీలో పూర్తి చేసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ లో 2006లో లా డిగ్రీపొంది 2007 వ సంవత్సరంలో అడ్వకేట్ గా ఎన్రోల్ అయి అప్పటినుండి న్యాయవాదిగా పరకాల కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ భూపాలపల్లి జిల్లాగ ఏర్పడిన తర్వాత జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది అనేక మైనటువంటి కేసులలో గెలుపొందాడు. దళిత వర్గానికి చెందిన బొట్ల సుధాకర్ నియామకాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిపిగా నియామకమైన సుధాకర్ మాట్లాడుతూ నా నియామకం కు సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు సత్యనారాయణ రావు, సీనియర్ న్యాయవాది పిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్,అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ బల్ల మహేందర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ సెక్రెటరీ,బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియపరిచారు. నాపై నమ్మకంతో ఇంత గొప్ప పోస్టుని నాకు కట్టబెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేస్తానని వెల్లడించారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణగౌడ్

**టేకుమట్ల జూలై 25 ప్రభాతవార్త:**

మండలంలోని బూర్నపల్లిగ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురస్కార్ జాతీయ అవార్డు 2025 కు ఎంపికైనట్లు, ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్ తెలిపారు. రామకృష్ణగౌడ్ అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిధ సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని రాష్ట్ర సాధనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖ తరుపు కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో పాటు వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడం గుర్తించి ఉత్తమ జాతీయ ఆవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 30 న హైదరాబాద్లో జరిగే జాతీయ సమావేశంలో రామకృష్ణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

### స్వామివారికి రుద్రాభిషేకం

### పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

**గణపురం జూలై 25 ప్రభాతవార్త**



శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఒడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త**



భూపాల్ పల్లి రూరల్ మండల స్థానిక ఎన్నికల కార్యశాల సమావేశం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు పులిగుజా రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో ఈసారి బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. 11సంవత్సరాల బిజెపి పాలనలో నరేంద్ర మోడీ చేసిన సాహస పాలన సువరిపాలన దేశాభివృద్ధి ప్రపంచ దేశాలతో పోటిపడి ఇప్పుడు అగ్రస్థానానికి చేరువలో ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ, కోవిడ్ సమయంలో దేశాన్ని కాపాడుకోవడమే కాకుండా మహిళా శక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం, విదేశాల్లో భారతదేశం యొక్క పేరును మార్మోగించడం ఒక్క ప్రధాని మోడీ కి సాధ్యమని చెప్పారు, ప్రతి బూతు లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అభివృద్ధి అద్భుతమైన పాలనను ప్రజలకు తెలియజేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి బూత్ మండల స్థాయి జిల్లా స్థాయి అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి బిజెపి జెండాను ఎగరవెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పదాధికారులు శివరాత్రి వేణు, ఇచ్చ0తల విష్ణు, రో0టాల విప్లవ్ కుమార్ రెడ్డి, తుమ్మేటి దామోదర్ రెడ్డి, చెంజర్ల సురేష్ , రేగల్ల వంశీకృష్ణ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేయూలో ఎన్సీసీ క్యాంపు ప్రారంభం..

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో వరంగల్ గ్రూప్ నిర్వహిస్తున్న 10రోజుల కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు జరుగుతోంది. క్యాంప్ కమాండెంట్ కల్నల్ఎస్.ఎస్. రామదురై ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యం-2026 జనవరి 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ పరేడ్లోపాల్గొనే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్సీసీ క్యాడెట్స్ను ఎంపిక చేయడం, గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వరంగల్ గ్రూప్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్యాడెట్స్ ఎంపిక చేయబడతారని కల్నల్ రామదురై తెలిపారు. ఈ శిక్షణక్యాంపులో డ్రిల్, ఫ్లాగ్ ఏరియా, కల్చరల్ ప్రదర్శనలు, బెస్ట్ క్యాడెట్ ఎంపిక వంటి విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మొత్తం 750మంది క్యాడెట్స్ ఈ క్యాంపులో పాల్గొంటున్నారు. వీరిలో వరంగల్ గ్రూప్ నుంచి మాత్రమే 600 మంది ఉన్నారు. ఈ క్యాంపులో 11వ ఖమ్మం బెటాలియన్, 8వ గర్ల్స్ బెటాలియన్, 4వ ఎయిర్ఫోర్స్ బెటాలియన్, వన్ టెక్నికల్ సీటీఆర్ బెటాలియన్ పాల్గొంటున్నాయి. ఎయిర్ఫోర్స్ క్యాంపు నుండి 150మంది క్యాడెట్స్ కూడా ఇందులో భాగమవుతున్నారు.

## భూపాలపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

**భూపాలపల్లి, జూలై 25, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి జిఎం ఆఫీస్ యందు ఆక్టోపస్ దళాలు మరియు భూపాలపల్లి పోలీస్ వారు సంయుక్తంగా సింగరేణి జిఎం ఆఫీస్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా తీవ్రవాదులు లేదా ఉగ్రవాదులు దాడి చేస్తే, వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టుటకు మరియు ప్రజలను అప్రమత్తం చేయుటకు ఈ మాక్ డ్రిల్లులు ఉపయోగపడతాయని, భూపాలపల్లి



సిఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైన తెలంగాణ పోలీస్ సమర్థవంతంగా తిప్పికొట్టుటకు సిద్ధంగా ఉన్నదని, ఎవరైనా అనుమానితుల వ్యక్తులు కనిపిస్తే, వారి సమాచారాన్ని వెంటనే 100 కి డయల్ చేసి తెలుపాలని ప్రజలకు సూచించారు. ఆక్టోపస్ దళాల అధికారులు డి.ఎస్.పి వీర రాజు, ఇన్స్పెక్టర్ నరసింహా రావు, ఆక్టోపస్ సిబ్బంది భూపాలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## పి. ఎం. శ్రీ బీర్పూర్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపిక.

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న జపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గారి ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కొరకు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఇందులో పాఠశాల నుండి చెరు పూరి రేవంత్ యాదవ్ 4 వ తరగతి విద్యార్థి మండల స్థాయి క్రీడలో 9 విభాగాలలో హైట్, వెయిట్ , ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్, 10!!6 రన్నింగ్ మీటర్లు, 30 మీటర్ల పరుగు పందెం, బ్రాడ్ జంప్, 810 మీటర్ల రన్నింగ్, మండల స్థాయిలో పాల్గొని ఎంపికై, అలాగే జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్రస్థాయి క్రీడలలో 9 విభాగాల్లో పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జపాక సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గురువారం రోజు విద్యార్థి



రేవంత్ యాదవ్ ను ప్రోత్సహించి అభినందించి స్పోకెన్ ఇంగ్లీష్ బుక్ ను బహుమతిగా ఇవ్వడం జరిగిందని అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశామని తెలిపారు. విద్యార్థులకు చదవడంతో పాటు శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉండడానికి క్రీడలు చాలా అవసరమని క్రీడల ప్రాధాన్యత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జపాక సుదర్శన్ మరియు చక్రం లక్ష్మణ్ పిడి, మరియు మంజుల పిడి గారు విద్యార్థులకు అవగాహన చేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం రోజున ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణ పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు అనంతరం పాఠశాల కిచెన్ను పరిశీలించి వంటగదిలో శుభ్రత ఆహార నాణ్యతపై దృష్టి సారించారు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఈఓ రాము జగిత్యాల రూరల్ ఎంఈఓ గాయత్రి జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు

## ప్రతి రోజు 24 గంటలు పోలీస్ పెట్రోలింగ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మురం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను



సేకరించి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోంది అన్నారు. అలాగే, అనుమానాస్పద , అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

## వృద్ధుల సంరక్షణకు ఆర్డీవో ఆదేశాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కొడుకులు,కోడళ్లు తమను పోషించక పోగా,తమ పేరు మీద పట్టా ఉన్న 10 ఎకరాల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని , ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కస్తూరి రాజం,యశోదలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కొడుకులు నాగరాజు,వెంకట రమణ లు ప్రతి నెల తల్లిదండ్రుల పోషణకు చెరి రూ.3 వేలు ఇవ్వాలని,ఆ తల్లిదండ్రులకు తమ స్వగృహంలోనే నివసించుటకు,కుమారుల నుంచి తగు రక్షణ కల్పించాలని సారంగపూర్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ.కి , తహసీల్దార్ లకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సె లింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ , వేముల దేవరాజం,తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర సత్య ప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు జరిపేలా చూడాలని వైద్య అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లు సమయపాలన పాటించాలి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో అధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఒ డాక్టర్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముసుకు జైపాల్ రెడ్డి, ఆర్ ఎం ఓ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగం పై అవగాహన

..బీర్ పూర్ ప్రభాతవార్త.



రైతుల్లో సమర్థవంతమైన ఎరువుల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారిచే నానో జూరియా మరియు నానో డీఏపీపై ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం రోజున సారంగాపూర్ మండలంలో కోనాపూర్ లో బీర్పూర్ మండలాల్లో నిర్వహించినట్టు ఏవో ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువుల ప్రాముఖ్యత వాటి ప్రయోజనాలు వాడే విధానం పంటలపై చూపే ప్రభావం తదితర అంశాలపై రైతులకు విపులంగా వివరణ ఇవ్వడం జరిగిందని సంప్రదాయ ఎరువులతో పోలిస్తే నానో యూరియా మరియు నానో డీఏపీ ద్వారా అధిక ప్రభావం కలుగుతుందని మట్టిలో పోషక పదార్థాల నిల్వకు భంగం కలగకుండా వ్యవసాయ ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నానో టెక్నాలజీ ఆధారంగా తయారుచేసిన నానో యూరియా మరియు నానో డీఏపీ ఎరువులు పంటల పుష్కల దిగుబడి కి తోడ్పడుతాయని వీటిని తక్కువ మోతాదులో వాడటం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇకనుండి ప్రతి ఏ ఈ ఓ క్లస్టర్ పరిధిలో ఈ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధునిక ఎరువుల వినియోగాన్ని అవలంబించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఈ పద్ధతిలో నేరుగా పంటలపై స్ప్రే చేయడం ద్వారా నానో ఎరువుల పనితీరు రైతులకు చూపించడం జరిగిందని రైతుల నుండి మంచి స్పందన లభించిందని ఈ కార్యక్రమము నానో ఎరువులపై అవగాహన పెంచే దిశగా ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొని ప్రదర్శనను వీక్షి ంచారు.

## మొదటి రోజు శ్రావణ మాసం అష్టలక్ష్మి దేవాలయంలో సందడి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో నిన్న శ్రావణమాసం మొదటి రోజు శ్రావణ మాసం సందడి కనిపించిందని మొదటి శుక్రవారం అమ్మవారికి గాజులతో అలంకారం జరిగింది. బ్యాచుల వారీగా సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. మహా హారతి తీర్థప్రసాద వితరణ జరిగింది. ఉదయం నుండి భక్తుల సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు బీర్పూర్ మండలంలో సంజయ్ కుమార్ పర్యటన.

..బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఈరోజు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పర్యటన మండలంలో ఉంటుందనిఉదయం 10 గంటలకు చిత్రవేణి గూడెం లో స్కూల్ పునః ప్రారంభం,11 గంటలకు ఇందిరా నగర్ (నరసింహుల పల్లె) ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ 11:30 బీర్ పూర్ రైతు వేదికలో నూతన తెల్ల రేషన్ కార్డులు పంపిణీ ,సీఎం సహాయ నిధి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ ఉంటుందని తెలిపారు.

# క్రిటికల్ కేర్ విభాగం పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలి

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం నగరంలో కలెక్టర్ విస్తృత పర్యటన**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన క్రిటికల్ కేర్ విభాగం పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నూతన క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పరిశీలించి ఆగస్టు 15 వరకు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో గైనిక్ పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎస్ఎన్‌సియూ వార్డులను, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ ఓపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించామని రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి పెండిరగ్ దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ నిర్ణీత సంఖ్యలో దరఖాస్తులను డిస్పోస్ చేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ రాజు, తహశీల్దార్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 23 24 25 వార్డులలో శుక్రవారం 30 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సంజయ్ కుమార్మాట్లాడుతూ.. పచ్చదనం పరిశుభ్రత లో జగిత్యాల పట్టణం దేశానికి ఆదర్శంగా ఉండేలా చూడాలి అన్నారుజగిత్యాల పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అన్నారు14 జోన్ల లో 126 సర్వే నంబర్ లను జోన్ల మార్పు చేయటం జరిగింది అన్నారుఅంతకుముందు ఆయా ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారు. అన్నారుజగిత్యాల శివారు ప్రాంతాలను పట్టణములో కలపడం వల్ల జగిత్యాల విస్తరించి అభివృద్ధి వేగంగా పెరిగింది.తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల కు అత్యధిక నిధులు మంజూరు అయ్యాయి.జగిత్యాలను ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలది కూడా...పచ్చదనం పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి.ధరూర్ క్యాంప్ లో వాటర్ ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకువచ్చాము..220 పడకలతో నూతన ఆసుపత్రి మంజూరు అయినది త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరినాగభూషణం,గోలి శ్రీనివాస్,పవన్,రాజ్ కుమార్,గుర్రం రాము,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో ఓబీసీ సమావేశానికి వెళ్లిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర కాంగ్రెస్ బీసీ నేతలు గురువారం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లారు పార్టీలోని వివిధ స్థాయిలోని నేతలు జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తరలి వెళ్లారు.శుక్రవారం ఢిల్లీలోని తల్కాటోరా స్టేడియంలో ఉదయం 10 గంటలకు ఏఐసీసీ ఓబీసీ సమ్మేళనం ..దీనికి చీఫ్ గెస్టుగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరు అయ్యారు.ఈ సమావేశంలో తెలంగాణలో చేపట్టిన కులగనన బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సమావేశం తెలంగాణ నుంచి పలువురు నేతలు పాల్గొన్నారు.ఈసందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , తెలంగాణ దేవాలయ మంత్రి కొండ సురేఖ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు, తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చైర్మన్ వీరవత్రి అనిల్ , పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ని తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసారు.



# భారీ వర్షాలకు, ప్రధాన రోడ్లు ధ్వంసం

**మూడు రోజులుగా ఆర్టీసీ బస్సులు బంద్**

**పట్టించుకుని ఆర్ అండ్ బి అధికారులు**

మానకొండూర్, ప్రభాతవార్త :





మానకొండూరు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న కాల్వార్ట్ వరద నీటి ప్రవాహానికి పూర్తి ధ్వంసం అయ్యింది. వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేదని, ఆర్టీసీ అధికారులు కరీంనగర్ నుండి వేగురుపల్లి కి వెళ్లే ఆర్టీసీ బస్సు ను మూడు రోజులుగా పల్లెల్లోకి రాకుండా సేవలు నిలిపివేశారు. మండలంలోని మానకొండూరు నుండి వెల్ది గ్రామం వైపుగా వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పై రెండు చోట్ల కాల్వర్టు లు పూర్తిగా వర్షాలకు ధ్వంసం అయ్యాయి. ఈ రెండు కాల్వర్టు లను సుమారు ఆరు మాసాల క్రితమే రు. 4 లక్షల రూపాయలతో మరమ్మత్తులను ఓ కాంట్రాక్టర్ నామమాత్రంగా చేపట్టడం వలనే వరద నీటి తాకడికి మట్టి పూర్తిగా కొట్టుక పోయి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రధాన రహదారిపై మూడు రోజులుగా బైక్, ఆటోలు మాత్రమే రోడ్డుపై నడుపుతున్నాయని, మిగతా పెద్ద వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. రహదారి రెండు చోట్ల పూర్తిగా ధ్వంసం కావడంతో స్కూల్, కాలేజ్, ఆర్టీసీ బస్సులు మూడు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. శుక్రవారం ఉదయం పోచంపల్లి పాఠశాలకు చెందిన ఓ స్కూల్ బస్ కాల్వ ర్టు పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు స్కూల్ బస్ అదుపుతప్పి గుంతల్లో పడడంతో బస్సులో ఉన్న పిల్లలు ఒక్కసారిగా కేకలు వేశారు. స్కూల్ బస్ అదుపు తప్పినప్పటికీ పిల్లలకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. గత మూడు రోజుల నుండి రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా..? ఉంటే ప్రజా సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వేగురుపల్లి నుండి కరీంనగర్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు మూడు రోజులుగా పలు గ్రామాలకు రాకపోవడంతో పట్టణాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు నిలిపివేయడంతో దీన్ని ఆసరా చేసుకొని ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కాల్వ ర్టు పై పడ్డ గుంతలను పూడ్చి, ఆర్టీసీ బస్సు గ్రామాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయమై మానకొండూరు మండల ఆర్ అండ్ బి అధికారి రాజశేఖర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా వర్షాలు తక్కువగా కాగానే వెల్ది గ్రామ సరిహద్దులో కాల్వ ర్టు పై మరమ్మతులు చేపడతామని తెలిపారు. అలాగే రెండు కాల్వర్టు లు ఉన్న చోట మినీ బ్రిడ్జి ఏర్పాటు కోసం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ప్రభుత్వానికి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదన పంపించినట్లుగా ఏఈ రాజశేఖర్ తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం రోజున ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణ పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు అనంతరం పాఠశాల కిచెన్ను పరిశీలించి వంటగదిలో శుభ్రత ఆహార నాణ్యతపై దృష్టి సారించారు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఈఓ రాము జగిత్యాల రూరల్ ఎంఈఓ గాయత్రి జగిత్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శుక్రవారం ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి కలిసి మెట్పల్లి పట్టణానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి చర్చించి పట్టణానికి అధిక నిధులు మంజూరు చేయాలని పట్టణ అధ్యక్షుడు జట్టి లింగం కోరారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందిస్తూ నిధుల విషయంలో ఎలాంటి కొరత లేవని పట్టణ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎప్పుడూ అందుతాయని ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని మంత్రి తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి పట్టణ ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలలో ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చినందుకు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దుతామని, ప్రజలు రోడ్ల పై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధించబడునని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆరపేటలో తడి చెత్త,పొడి చెత్త,హానికరమైన చెత్త గురించి శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త,పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని పేర్కొన్నారు. పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వార్డులో ఉన్నటువంటి పూల కుండీలలో కుండలలో ఉన్న నీటిని దోమలు వ్యాప్తి చెందకుండా తీయించడం జరిగిందన్నారు.సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా జ్వరం రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలు ఇంటి లోపల, ల్ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే ఆరాపేట శివారులో చెట్లు నటడానికి ఫిట్టింగ్ చేస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,సోమిడీ శివ, అనిల్, ఎండి నిజాం, అశోక్,ఆర్ పి లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రతిభావంతులకు పురస్కారములు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ వారు చిగురుమామిడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో గత విద్యా సంవత్సరం 2024 25 మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షలో మంచి మార్కులు సాధించిన స్కూల్ టాపర్స్ 13 మంది విద్యార్థులకు శుక్రవారం రోజున మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ చిగురుమామిడి నందు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రతిభా పురస్కారములను మండల విద్యాధికారి వి పావని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాబియా, బషీరి గార్ల చేతుల మీదుగా అందించారు. ప్రతిభా పురస్కారముగా మెమొంటోతో బాటు శంకర్ నారాయణ డిక్షనరీ కూడా అందజేశారు. మండల విద్యాధికారి పావని మాట్లాడుతూ పురస్కారం అందజేసిన జగదీశ్వర్ గారిని అభినందించారు. ఇలాంటి పురస్కారాలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని వారు చదువులో మరింత ముందుకు సాగుటకు ఆత్మ స్థైర్యాన్ని నింపుతాయని తెలిపారు.పురస్కారాలకు అందుకున్న విద్యార్థులంతా ఉన్నత చదువులు చదివి గొప్పగా స్థిరపడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ, ముల్కనూరు ప్రధానోపాధ్యాయులు శోభారాణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మల్లేశం, విష్ణు కుమార్, సమ్మయ్య గార్లు టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ప్రజా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. గాంధీ భవన్ లో ఇప్పటి వరకు రాష్ట్ర మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహిస్తుండగా తాజాగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు గాంధీ భవన్ లో అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. అందులో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గాంధీ భవన్ లో ప్రజల నుంచి అర్జీలు పత్రాలు స్వీకరించారు.

తమ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు జంట నగరాల వాసులే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు గాంధీ భవన్ కు తరలి వచ్చారు. వారందరి నుంచి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అర్జీలు అందుకున్నారు. ఒక్కొక్కరి నుంచి వినతిపత్రాలు తీసుకోవడమే కాకుండా వారి సమస్యలను ఫోన్ లో సంబంధిత అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పాటుపడ్డారు.

# కరీంనగర్ వార్త

## పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ ఎస్పీ

చిగురుమామిడి, ప్రభాత వార్త:



అడిషనల్ ఎస్పీ భీమ్ రావు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తన సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ భవనం, ప్రాంగణం, రికార్డులు, పోలీసు వాహనాలు, ప్రభుత్వ ఆస్తి తదితరాలను పరిశీలించి, స్టేషన్ పరిశుభ్రత, నిర్వహణపై విచారణ చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి , తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ పాల్గొన్నారు. తనిఖీ అనంతరం ఎస్ఐ ఆఫ్ పోలీస్ చిగురుమామిడి స్టేషన్ ఆర్ సాయికృష్ణ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎట్టకేలకు చిగురుమామిడి ఐకేపీ లో బదిలీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రం లోని తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఐకేపీలో గత తొమ్మిది సంవత్సరాల నుండి బదిలీలు లేక ఒకే మండలంలో ఐకేపీ సెర్ప్ ఉద్యోగులు, సిబ్బంది ఇంతకాలం పనిచేయడం గమనార్హం. ఎట్టకేలకు బదిలీలకు రంగం సిద్ధం అయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా శుక్రవారం రోజున ఏపీఎం మట్టెల సంపత్ బదిలీపై చొప్పదండి మండలంనకు బదిలీ అయినట్లు, పెద్దపల్లి నుండి ఏపీఎం రజిత చిగురుమామిడి కి బదిలీపై వస్తున్నట్లు శుక్రవారం రోజున జరిగిన కౌన్సిలింగ్ ద్వారా తెలిసింది. మొదటగా ఏపీఎం బదిలీ అనంతరం సీసీల బదిలీ ప్రక్రియ షురూ అవుతుందని సమాచారం.

## ప్రమాదకరంగా పొంచి ఉన్న విద్యుత్ స్తంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణం 37 వ కార్పొరేట్ డివిజన్ పరిధి లో రాంనగర్ లో ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా పొంచి ఉందని, పలుమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాంనగర్ లోని సిద్ధార్థ ఐఐటి స్కూల్ ఎదుట ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభం తొల గించి, ఆర్ సి సి పోల్ ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ అధికారులకు స్థానికులు తెలిపిన పట్టించుకోవడంలేదన్నారు. ఐరన్ విద్యుత్ స్తంభానికి ఇటీవల ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి తాకడంతో విద్యుత్ షాక్ గురై పెను ప్రమాదం తప్పిందన్నారు. స్కూల్ విద్యార్థులు ఐరన్ విద్యుత్ స్తంభం ఎదుట నుండి వెళ్తుంటారు. ఐరన్ స్తంభాన్ని విద్యార్థులు ముట్టుకుంటే పెను ప్రమాదం జరుగుతుందని ప్రాణ నష్టం జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించి ఐరన్ స్తంభాన్ని తొలగించి దాని స్థానంలో ఆర్ సిసి పోల్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## బిరుదు సుశీలను పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్ ప్రభాతవార్త

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు సతీమణి సుశీల ఇటీవల తన కాలు బెంకడంతో హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం నిమ్స్ లో ఆమెను పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకుడు సారయ్య గౌడ్, కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, బిరుదు అనిల్ ఉన్నారు



## మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

-- ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక, ప్రభాత వార్త:** నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో నార్కోటిక్ జాగిలం " మైకి " తో మండల కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఇందులో భాగంగా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి వీణవంక ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, కిరాణా షాపులు, బేకరీలు పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ మురళి, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, కానిస్టేబుల్ నల్ల రఘుపతి రెడ్డి, ప్రణయ్, పోలీస్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. ప్రజలు బాధ్యతయుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. వీణవంక వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## నూతన కమిటీ ఎన్నిక

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట పట్టణ జనరల్ బాడీ సమావేశం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం గేరా రాజకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ జమ్మికుంటలో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకమైన అడ్డా స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అట్లాగే పెండింగ్ క్లైమ్ లు వెంటనే చెల్లించాలని, ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏదైతే అయితే కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లుగా ఇక్కడ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ నూతన కమిటీ అధ్యక్షులుగా మారేపల్లి చందర్, కార్యదర్శిగా పులికోటి సదానందం, ఉపాధ్యక్షుడుగా కనకం భాగ్య, పూదారి సామి, సహాయ కార్యదర్శి మంచాల స్టీఫెన్ రాజ్, కోశాధికారి ఎయిర్టెల్ లక్ష్మి, కుమ్మరి లక్ష్మి, ప్రచార కార్యదర్శి రావుల రాజయ్య, బోయిని లక్ష్మి, కమిటీ సభ్యులు మల్లేశ్వరి, అంకాల లక్ష్మి, నరేష్, రాధ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న వాస్కులర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** భారతదేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సమితి విస్డం కాలేజీ ప్రక్కన కాలేజీ రోడ్ జమ్మికుంట యందు నిర్వహించబడుతుందని, ఈ చక్కటి అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలందరూ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## 10వ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ కానుకగా సైకిల్స్ పంపిణీ

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడీ గిఫ్ట్ గా 20 వేల సైకిల్స్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారే అని, వారి తల్లిదండ్రులు ఎక్కువగా వ్యవసాయ కూలీలే అని, పిల్లలకు రవాణా సౌకర్యాలు ఉండవని, పిల్లలను స్కూల్లో దింపడానికి కూడా వారికి టైం ఉండదని, దీంతో పిల్లలు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ స్కూల్ వెళ్ళాల్సి వస్తుందని బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంగ్రామ పాదయాత్రలో గుర్తించి వారికి సైకిళ్ళు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచడానికి ప్రతి సంవత్సరం బండి సంజయ్ వచ్చే నెలలో నర్సరీ నుంచి ఆరవ తరగతి చదివే పిల్లలకు స్కూల్ బ్యాగ్ తో పాటు ఆరు నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ కిట్టు, స్టీల్ వాటర్ బాటిల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థులు తమ బాధను అర్థం చేసుకొని బండి సంజయ్ సైకిల్ ఇవ్వడం వలన రేపటి నుంచి స్కూల్ కి టైంకి వచ్చి చదువుకొని మంచి మార్కులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బల్బుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రాసమల్ల కుమార్, బూత్ అధ్యక్షులు ఎనమండ్ల రామస్వామి, విజిగిరి రవిందర్, శ్రీవర్ధ ప్రవీణ్, అఖిల్, సిలివేరు రాజు, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 175 మంది పిల్లలకు స్వర్ణామృత ప్రాసన గుళికలు వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, గుడిపాటి వీరారెడ్డి, శంకర్ రెడ్డి, అంతం రాజిరెడ్డి, శీలం శ్రీనివాస్, పోల్సని సంపత్ రావు, ఎదులాపురం వెంకటేష్, ఎలవేని సమ్మయ్య, పుల్లూరి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్, మహేందర్, వికాస తరంగిణి సభ్యులు, మహిళా వికాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 27న.. జ్ఞాపకాల ఊరేగింపు పుస్తకావిష్కరణ

సభను విజయవంతం చేయండి.. జనసాహితి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** రచయిత, సీనియర్ జర్నలిస్టు హుజురాబాద్ నివాసి ఆవునూరి సమ్మయ్య సమకాలిన జీవన సంస్కృతి ప్రతిబింబించేలా రచించిన జ్ఞాపకాల ఊరేగింపు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈ నెల 27 ఆదివారం రోజున హుజురాబాద్ క్లబ్ ఆవరణలో వివిఎల్ఆర్ కన్వెన్షన్లో 11గంటలకు జరుగుతుందని న్యాయవాది ముక్కెర రాజు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, సంపాదకులు ఎన్ వేణుగోపాల్, వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తారని న్యాయవాది ముక్కె రాజు ఆధ్వర్యంలో జరిగే ఆవిష్కరణ సభలో ముఖ్య అతిథులుగా వక్తలు డాక్టర్ తిరుపతయ్య, పుప్పాల శ్రీరాం, విప్లవదత్ శుక్ల, హుస్సేన్, కందుకూరి అంజయ్యలు హాజరువుతారని తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ సభలో సాహితీ అభిమానులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పల్లాల ఈశ్వర్రెడ్డి రవిశంకర్ శుక్ల, వేల్పుల రత్న, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, ప్రభాకర్, రవీందర్లు పాల్గొంటారని పేర్కొన్నారు.

## అసౌకర్యాలతో గురుకులాలు

-- పక్కా భవనాలు నిర్మించాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న గురుకులాలలో తీవ్ర అసౌకర్యాలతో ఉన్నాయని, వెంటనే వాటికి పక్కా భవనాలు ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ శుక్రవారం హుజురాబాద్ ప్రాంతంలోని పలు గురుకులాలను సందర్శించి పిల్లలతో గురుకులాల సౌకర్యాలు, అసౌకర్యాలు పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో నడుస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల సంక్షేమ హాస్టళ్ల అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వర్షకాలం సందర్భంగా రగ్గులు, బెడ్స్ ఇవ్వాలని కోరారు. గురుకులాల సమస్యలు నిలయంగా మారాయని, తరచుగా గురుకులలలో ఫుడ్ పాయిజన్ లు జరగడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, గురుకులాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఎలుకలు హాస్టళ్లోకి వచ్చి విద్యార్థులకు కాట్లు వేస్తున్నాయని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాలను నిర్మించాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, నాయకులు గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో బోర్ మోటార్ దొంగతనం



**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని స్మశానవాటికలో గుర్తు తెలియని దుండగులు బోర్ మోటార్ ను దొంగలించారు. గ్రామంలో ఇటీవల ఒకరు మృతి చెందిన అతని అంత్యక్రియలు పూర్తయిన తర్వాత స్నానాల కోసం బోర్ మోటార్ ను ఆన్ చేయడానికి ప్రయత్నించగా, మోటార్ పని చేయలేదని, తర్వాత చెక్ చేసి చూడగా కరెంట్ వైర్ కట్ చేసి ఉండడం, పైప్ కట్ చేసి 400 అడుగుల బోర్ లోతులో ఉన్న మోటారును దొంగలు ఎత్తుకెళ్లడం గమనించారు. ఈ విషయం పై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. స్మశానవాటికలోని బోర్ మోటారు దొంగతనం అనేక అనుమానాలకు తావిస్తుంది. ఊరికి ఉపయోగపడే మోటారు దొంగతనం పలు ప్రశ్నలను లేవనెత్తుతుంది. గ్రామస్తులు ఈ దొంగతనం పై ఆవేదన వ్యక్తం చేశారు. స్మశానవాటికలోని బోర్ మోటార్ దొంగతనం పలువురికి ఇబ్బందులు కలిగిస్తుందని వారు అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు. గత మూడు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మీ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో పాత టైర్లు, డబ్బులు, కొబ్బరి బొండాలు, కులర్ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఉన్నట్లయితే అందులో వర్షపు నీరు నిల్వ ఉండి నీటిపై దోమలు గుడ్లు పెట్టి దోమలు అభివృద్ధి చెందుతాయని, దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు సోకి మరణాలు సంభవిస్తాయని అన్నారు. అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్, ఆర్పీ, ఎఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్‌వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందుకు వార్డు ప్రజలు సహకరించాలని అన్నారు. కూరగాయల మార్కెట్



యాజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే మటన్, చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై, మురుగు కాలువల్లో వేయకుండా తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్, ఆశా వర్కర్లు, మెప్మా, ఆర్పీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సబితం వాటర్ ఫాల్స్‌కు రూ.6కోట్ల నిధులు కేటాయింపు పట్ల సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలోని గౌరీ గుండాల జలపాతంకు రూ.6కోట్ల నిధులు కేటాయించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం సంబురాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ చంద శంకర్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి జూలపల్లి కృష్ణా రావు, జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే కృషి పట్ల కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ గౌరీ గుండాల జలపాతం పూర్వకాలం నుండి ఉన్నప్పటి గత పదిహేనను సంవత్సరాల నుండి పూర్తిస్థాయిలో ప్రాచుర్యం పొంది అనతి కాలంలోనే వివిధ జిల్లాల నుండి ప్రతి నిత్యం పర్యాటకులు రావటం జరుగుతుందని, సెలవుదినాలు, పండుగ రోజులలో వేల సంఖ్యలో సందర్శకులు రావటం వల్ల ప్రధాన రోడ్డు నుండి జలపాతం వరకు 3 కిలోమీటర్ల దూరం మట్టి రోడ్డు ఉండగా బురదలో ఇబ్బంది పడే వారని అన్నారు. జలపాతం వద్ద రక్షణ కంచెలు లేక ప్రమాద బారిన పడి పదుల సంఖ్యలో యువకులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయినప్పటికీ అప్పుడు ఉన్న ప్రభుత్వం కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఇచ్చిన హామీ మేరకు గౌరీ గుండాల జలపాతం అభివృద్ధికి 6 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్, నాయకులు నూనె రమేష్, సుద్దాల సతీష్, గంకిడి నారాయణ, మాదాసి రాజయ్య, చుంచు రాములు, కళ్లేపల్లి కిష్టయ్య, గాజుల అశోక్, మేడిపల్లి సంపత్ తదితరులున్నారు.

# తేలుకుంట పాఠశాలను సందర్శించిన డీఈవో మాధవి

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట పాఠశాలను పెద్దపల్లి డిఇఒ మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా డిజిటల్ క్లాస్ ఇంగ్లీష్, 6 వ తరగతి హిందీ తరగతి గదులను పరిశీలించారు. ఎ వన్ క్లాస్ లు పరిశీలించారు. చదవడం, పాఠ్య ప్రణాళిక, డైరీ, పీరియడ్ ప్లాన్, ఎల్ వోఎస్‌ను పరిశీలించారు. నెమ్మదిగా నేర్చుకునేవారిపై దృష్టి పెట్టి వారికి చదవడం, నేర్పించాలని కోరారు. ఎల్ ఐ పి బేస్‌లైన్ పరీక్ష ఫలితాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థుల దత్తత తీసుకొని వారికి చదవడం నేర్పించాలని కోరారు. జడ్.పి.హెచ్.ఎస్ తెలుకుంట పాఠశాల విద్యార్థులందరికి క్రీడ దుస్తులను డిఇఒ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారి వెంట జిల్లా పరిషత్ తేలుకుంట ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త



ఐఎఫ్ఎఫ్‌సిఒ కంపెనీ ఆధ్వర్యంలో రాఘవాపూర్ రైతు వేదికలో డీలర్లకు వ్యవసాయ శాఖ సిబ్బంది నానో యూరియా వాడకం మీద శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకు సమానమని, పని చేసే సామర్థం నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. చాలా సులువుగా, చాలా రకాల పురుగు మందులు, నానో డిఏపి, నానో యూరియా కూడా నానో జింక్ తోపాటు కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. రైతులు 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని, నానో యూరియా డ్రోన్ల ద్వారా, కానీ చేతి పంపుల ద్వారా గానీ పిచికారీ చేసుకోవచ్చని, ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగా ఉంటుందన్నారు. ఖర్చు కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీ శ్రీనాథ్, పెద్దపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అరెస్టు

ప్రభాత వార్త వాజేడు

మండల పరిధిలోని టేకులగూడెం వద్ద గంజాయి సేవిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన శుక్రవారం చోటు చేసుకుంది. పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు కొంత మంది యువకులు టేకులగూడెం వైకుంఠ ధామం పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారు అని తెలిసి సిబ్బంది అక్కడికి వెళ్లగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనవడగా వారి దగ్గర చెక్ చేయగా 256గ్రామ్స్ గంజాయి దాని విలువ 12800 స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికేట్లను ప్రదానం చేసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



48 వారాల పాటు దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. 202324 సంవత్సరానికి గాను దేశీ శిక్షణ కార్యక్రమంలో ఒక్కో బ్యాచ్ లో 40 మళ్లీ చొప్పున రెండు బ్యాచ్ లలో 80 మంది ఇన్ పుట్ డీలర్లకు మార్చి 15, 2024న శిక్షణ ప్రారంభమైందని అన్నారు. 48 వారాలపాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో ఇన్ పుట్ డీలర్లకు 40 వారాల పాటు తరగతి గదిలో థియరీ నేర్పించడం, 8 వారాల పాటు క్షేత్ర స్థాయి సందర్శనలు కోర్సులో భాగంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఫైనల్ పరీక్ష మార్కుల ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేడు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఇన్ పుట్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాల, ట్రినిటి విద్యా సంస్థల్లో బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జి రాజోజుల శివ కుమార్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చే కుట్ర జరుగుతుందని అన్నారు. సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిల లోపాయికార ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. గోదావరి జలాల పరిరక్షణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు కర్రే దేవేందర్ రెడ్డి, ఉప్పు శివకుమార్, గోవర్ధన్, మనోజ్, అరుణ్, సాయి తదితరులున్నారు.

## కోల్ మూవ్‌మెంట్ ఈడిఇ కలిసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి కోల్ మూవ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకన్న జాదవ్ గోదావరి ఖనిలోని బంగ్లాస్ ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేశారు. అనం తరం రామగుండం రీజియన్ అధికా రులతో ఈడి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆర్జీ 1, 2, 3 జిఎంలు డి.లలిత్ కుమార్, బి.వెంకటయ్య, ఎన్.సుధాకర్ రావు, ఎఎల్‌పి జిఎం కె.నాగేశ్వర్ రావు, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను అందిస్తున్నాం

**10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలే**

**!ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**కలెక్టర్ తో కలిసి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**మల్యాల, ప్రభాతవార్త** ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్త రేషన్ కార్డులను అందిస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మండల వ్యాప్తంగా 1184 మందికి మంజూరైన కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాటా ్లడుతూ, బిఆర్ఎస్ పాలనలో కనీసం రేషన్ కార్డుకు నోచుకోక ఎంతోమంది పేద ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు, అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంచడంతోపాటు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు అందజేయడమే కాకుండా ప్రజా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, బి ఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని, అయినప్పటికీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలలో వెనకడుగు వేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, ఈ సందర్భంగా షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధి దారులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు, కార్య క్రమంలో ఆర్డీవో మధుసూద న్, తహసిల్దార్ వసంత, గిర్దావార్ తిరుపతి ఎంపీడీవో స్వాతి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, చంద్రశేఖర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి దారం ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, నాయకులు వెలమ లక్ష్మారెడ్డి డైరెక్టర్లు మారుతి, జలంధర్, సాగర్, సంత ప్రకాష్ రెడ్డి మేక లక్ష్మణ్, మిలిటరీ శ్రీనివాస్, నక్క అనిల్, నాగులపేట సంజీవ్, కచర లక్ష్మణాచారి, లక్ష్మణ్ ,బండి రవి ,రమణ ఇమామ్,, దిండు ప్రవీణ్ మల్లయ్య, తిరుపతిరెడ్డి నర సింహారెడ్డి శ్రీకోటి శ్రీకాంత్, శంషాద్దేన్ ,ప్రశాంత్ ,బాబు సాయి పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవ

**వేరే పార్టీ లకు అభ్యర్థులు కరువు**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవానే కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండగట్టు దేవాలయ ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు శుక్రవారంపల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగళపల్లి గ్రామంలో గ్రామ ఇంచార్జి గుర్రం రాజేందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారరులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధి ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మంగళపల్లి గ్రామాభివృద్ధికి పాటుపడతామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేంర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎవన్ రెడ్డి, బడుగు నరేష్, బడుగు పద్మ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, కడారి శంకర్, చుప్పశ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఈర్ల స్వామి, తోడేటి డేవిడ్, రవీందర్ రెడ్డి, సత్తు శ్రీనివాస్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, కొట్టె చందు, నూనె చందు, బల్మూరి సత్యనారాయణ రావు, బొడిగె తిరుపతి, తోడేటి విద్యాసాగర్, దుంపల ఐలెందర్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే

**కాంగ్రెస్ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరించాలి**

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి, ప్రభాతవార్త,** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చొప్పదండి పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడారు. హైకోర్టు మొట్టి కాయలు వేస్తే తప్ప రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు పెడుత లేడాని ఎద్దేవా చేశారు. మోసపూరిత దొంగ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక స్థానిక సంస్థలు ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా లేరని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువవ్వాలని హేళన చేశారు. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా ప్రజలు మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి గద్దెనిక్కారని ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలంలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తే అవి ఎక్స్పైర్ అయ్యాయని కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని వండిపడ్డారు. కెసిఆర్ కిట్లు 2028 వరకు ఎక్స్పైర్ రేటు ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే మళ్లీ గులాబీ జెండా ఎగుర వెయ్యాలని అన్నారు. అనంతరం జాతి స్థాయిలో ఉత్తమ సొసైటీ అవార్డు అందుకున్న సంఘ చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని సన్మానించారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షునిగా పచ్చ నూరి ఆంజనేయులు

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా గ్రామానికి చెందిన పచ్చునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు శుక్రవారం సంఘ సభ్యులు సమావేశమై ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముఖ్య సలహాదారులుగా మాజీ ఎంపీటీసీ గాజంగి రాములు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా బిల్లా రమేష్ గజంగి మహేష్ ప్రధాన కార్యదర్శిగా అలిశెట్టి ఇస్తారయ్య కార్యదర్శిగా సిరిపురం మల్లేశం కోశాధికారిగా గాజంగి కైలాసం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు

# చొప్పదండి వార్త



## నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుకు ఈనెల 29 గడువు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈనెల 29న చివరి గడువు అని ప్రిన్సిపల్ పి మంగతాయారు తెలిపారు అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని కోరారు దరఖాస్తు ఆన్లైన్లో సమర్పించుకోవాలని సూచించారు ఆధార్ కార్డు రెసిడెన్సి సర్టిఫికెట్ అభ్యర్థి ఫోటో పేరెంట్ స్టూడెంట్ సంతకం తో ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని సూచించారు ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు కుల ధ్రువీకరణ పత్రము లేకుండా దరఖాస్తు సమర్పించుకునే వెసులుబాటు విద్యాలయ సమితి కల్పించిందని తెలిపారు ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థి కి బంగారు పతకం

**చొప్పదండి ప్రభాతవార్త,**



ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి టైక్వాండో పోటీలో పాల్గొన తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి ఏ సౌమ్య (పదవ తరగతి). జాతీయ స్థాయి పోటీలో బంగారు పతకం సాధించరని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు . ఈనెల మొదటి వారంలో హరిద్వార్ లో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో (జూనియర్) పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని వ్యక్తిగత 35కేజీ కేటగిరి విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి మోహన్ విద్యార్థి సౌమ్యను అభినందిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ కరాటే సంబంధమైన టైక్వాండో పోటీలలో అమ్మాయిలు జాతీయస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించడం చాలా సంతోషకరమైన విషయం అని ముఖ్యంగా అమ్మాయిలు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని అందుకు మా పాఠశాల లోని అమ్మాయిలను నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మండల విద్యాధికారి పి మోహన్ మాట్లాడుతూ చొప్పదండి మండలానికి పేరు తెచ్చిన సౌమ్యను ప్రత్యేకంగా అభినందిస్తూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. జాతీయ స్థాయి పోటీలో బంగారు పతకం సాధించిన ఏ సౌమ్యను జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ గాధ సంతోష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు

## మావురం రాములును సన్మానించిన ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మావురపు రాములు ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, నెరుమట్ల మల్లేశం, చుప్ప శ్రీనివాస్, తోడేటి డేవిడ్, పత్తిపాక నరేశ్, గడమల్ల గంగారాం, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## వేస్టేజ్ దుకాణం సీజ్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల వేస్టేట్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణాన్ని వ్యవసాయాధికారులు సీజ్ చేశారు. గత కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎరువులను రైతులకు విక్రయించడంతో శుక్రవారం వ్యవసాయాధికారి అఫ్జల్ బేగ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్‌సిఓ 1985, నిత్యవసరాల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ఎరువులను విక్రయిస్తే వ్యవసాయ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం అన్నారు. ఈ తనిఖీల్లో సహాయ వ్యవసాయాధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి సాయి కిరణ్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో శ్రావణ మాసం ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రావణ మాసం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం, సాయంత్రం శ్రీ స్వామి వారికి అర్చకులు చతుష్షష్టి పూజలు జరిపారు. దేవస్థానం అనుబంధ ఆలయమైన మహాలక్ష్మి ఆలయంలో షోడోపచార పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. శ్రావణ మాసం మొత్తం నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*తరిగొప్పుల, జూలై 25 (ప్రభాతవార్త):*

తరిగొప్పుల మండలంలోని నర్సాపూర్ గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె మహాలక్ష్మీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కనీసం వైద్యం చేసుకోలేని పరిస్థితిలో గురువారం మృతి చెందారు. గ్రామానికి చెందిన గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ మహాలక్ష్మీ మరణవార్త తెలుసుకొని బాధితకుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ ఎల్లవేళలా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. గుంటి కుటుంబ సభ్యులు, పల్లె సంజయ్, యాదగిరి, అయోధ్య, జగన్, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు

## లంచం డిమాండ్ చేసిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులపై చర్యలు

### విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త

లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు, లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది హనుమంతు, లావణ్యలను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

*జనగామ రూరల్, జూలై 25 (ప్రభాతవార్త) :*

పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికే దక్కుతుందని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ చేసి అనంతరం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండబోయిన ధర్మేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని వడ్లకొండ గ్రామానికి మంజూరైన కొత్త తెల్లరేషన్ కార్డులు లబ్దిదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో ప్రతీగ్రామం నుండి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మన నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పేద ప్రజలకు అండగా నిలబడి ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా ఎన్నికలు ఏవైనా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అందరూ ఒకేదాటి మీద ఉండి మన ప్రజా ప్రభుత్వంకి గొప్పపేరు వచ్చేవిధంగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, మహిళా జిల్లా కార్యదర్శి గుండె పద్మ, మండలప్రధాన కార్యదర్శి గాజె అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండె సుదర్శన్, బనుక ప్రభాకర్, రాకేష్ రెడ్డి, గువ్వ సంజీవ, బార్ల సిద్దిమల్లు, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, గ్రామ ఎస్సీసెల్ సుమన్‌రాజ్, బీసీసెల్ నామాల ఎల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయిలయ్య, రంగారెడ్డి, రెడ్డబోయిన శ్రీను, నామాలరాణి, బనుక రవళి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, రాజు, శ్రీను, అరవింద్, రవి, కార్యకర్తలు, రేషన్ కార్డుల లబ్దిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్,గ్రామపాలన అధికారుల పరీక్షలకు ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో/ప్రభాతవార్త:*

లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పాలన అధికారుల పరీక్షలు ఈ నెల 27న జరుగనున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.అనిల్‌కుమార్‌లతో కలిసి మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షల కోసం అనంతారం రోడ్డులోని తెలంగాణ మోడల్‌స్కూల్‌లో పరీక్షకేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 181మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని, ఉదయం 10గంటల నుండి 1గంట వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. అదేవిధంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని 56మంది పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో కావాల్సిన అన్ని మౌలిక వసతులకు ఏర్పాట్లు చేసుకోవాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# వేములవాడ వార్త

## నానో ఎరువులతో పంట అధిక దిగుబడి

### -వ్యవసాయ అధికారి సందీప్

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ, భారతీయ రైతాంగ సహకార సంస్థ (ఇఫ్కో) సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్, నానో డీఏపీపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో రైతులతో పాటు వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇఫ్కో సంస్థ అభివృద్ధి చేసిన నానో యూరియా ద్రవం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది అని అధికారుల తెలిపారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా నానో యూరియా వినియోగం వల్ల రైతుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని వివరించారు.నానో కణాలు మొక్క కణాల లోపలికి సులభంగా ప్రవేశించి, అవసరమైన నత్రజనిని అందించడమే కాకుండా, మొక్కల వృద్ధిని ప్రోత్సహిస్తాయని వారు పేర్కొన్నారు. 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సీసా, 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానమైన నత్రజనిని సమర్థవంతంగా అందిస్తుందని, తద్వారా యూరియా వినియోగం గణనీయంగా తగ్గుతోందని తెలిపారు.నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు సగటున 8!! వరకు పెరిగే అవకాశముందని పరిశోధనలు చూపుతున్నాయని వెల్లడించారు. ఇది పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని, నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇఫ్కో మేనేజర్ డి. నరేష్, విస్తరణ అధికారులు జె. రమేష్, ఎ. సహజ, బి. హేమాజీ, ఎన్. శ్వేత, ఎల్. స్రవంతి, ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ బి. రాజు, ప్యాక్స్ సీఈవోలు, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రభాతవార్త కోనరావుపేట



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోనరావుపేట వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. కోనరావుపేట మామిడిపల్లి నిజామాబాద్ కొలనూరు గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ముందు జాగ్రత్తగా ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటి ముందు నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు దీనిపక్షంలో దోమలు ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా సీసనల్ వ్యాధులపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణమూర్తి తత్తులు పాల్గొన్నారు

మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నవారికి పార్టీ సరైన గుర్తింపు

**మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్ బాబు**

**వైనాల, కుడుదుల నియామకమే నిదర్శనం**

*మంథని ప్రభాతవార్త*

క్తాంగ్రెస్ పార్టీ వేన్నంటి ఉంటూ కష్ట కాలంలో అధి నాయకుడు మంత్రి శ్రీధర్ బాబుకు అండగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, వైనాల రాజు లకు పార్టీ అధిష్టానం సరైన గుర్తింపు ఇచ్చింది . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని నియోజకవర్గం లో తొలిసారిగా మార్కెట్ కమిటీ చైర్మెన్లగా నియమించటంతో పార్టీకి కష్టకాలంలో వెన్నంటి ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు గెలుపు కోసం కృషి చేసిన వీరిద్దరిని అధిష్టానం గుర్తించి వారికి సరైన స్థానం కల్పించింది. కుడుదుల వెంకన్న మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎంపీటీసీగా విధులు నిర్వహించారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలో ప్రతిపక్ష నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పది సంవత్సరాల సైతం పార్టీని నమ్ముకుని పార్టీకి అండ దండలుగా తనవంతుగా సేవలు అందించారు. గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. అందరిలో కలిసి పోయే తత్వం ఉన్న వెంకన్నకు మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్త లో నూతన ఉత్సాహం నెలకొంది. వెంకన్నకు మంత్రి మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకున్న వారికి పార్టీ తప్పకుండా గుర్తింపు ఇస్తుందని మరోసారి రుజువయింది. అదేవిధంగా కమాన్పూర్ మండలంలో గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నుండి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొని పోలీస్ కేసులు ఎదుర్కొని పార్టీకి అండగా అధినాయకుడు మంత్రి శ్రీధర్ బాబుకు వెన్నంటి పనిచేసిన వైనాల రాజు ను కూడా పార్టీ గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తల నెలకొంది. వీరిద్దరు నియామకంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుల లో మరింత ఉత్సాహం ఏర్పడింది.

## 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ ఉద్యోగుల పునర్నియామకానికి అంగీకారం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటీ)లుగా చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. గురువారం హైదరాబాద్ విద్యానగర్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీలు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 2024 సంవత్సరం నవంబర్‌లో జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో చైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ (పా) స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షి క అంగీకారానికి వచ్చారు. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షి క ఒప్పందానికి అంగీకరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జీఎం సిపిపి ఎ.మనోహర్, జీఎం పర్సనల్ కవితా నాయుడు, హెచ్ఓడి (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్దె ఎల్లయ్య, వైవి.రావు పాల్గొన్నారు.

## జూలపల్లి ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామ్మూర్తి

*జూలపల్లి,ప్రభాతవార్త:*

జూలపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా వేల్పుల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి సతీష్, కోశాధికారిగా అందే శ్రీరాజ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు రఘువీర్ సింగ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరికీ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ను స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రూప్ ఇన్సూరెన్స్ చేస్తానని హామీ ఇచ్చారు.ఫోటో వీడియో గ్రాఫర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన కుటుంబ భరోసా పథకాన్ని ఫోటో,వీడియోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్న ఫోటోగ్రాఫర్లు ఎవరు మరణించిన 1,70,000/రూ. ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు.ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు రాష్ట్ర అసోసియేషన్ సహకారంతో ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ కనపర్తి భానుచందర్,మల్లేష్,బద్రి, చందు, మహేందర్,ఆలీ,సతీష్,ప్రసాద్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ గా వెంకన్న

*మంథని ప్రభాతవార్త*



మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్నను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసింది. మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుడుదుల వెంకన్న మాజీ ఎంపీటీసీగా, మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో కుడుదల వెంకన్న కీలక పాత్ర పోషించారు. మండల కాంగ్రెస్ లో సంబరాలు చేసుకుంటున్నారు.వైస్ చైర్మన్ గా ముసుకుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లుగా మంథని సదానందం, కన్నబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, గడ్డం పోచయ్య, అజ్మీర చందు నాయక్, పన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నర్సింగరావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్ లింగం లు నియామకమైనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కుడుదుల వెంకన్న నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

## ట్రాక్టర్ ఇసుక ట్రిప్పును రూ 1000 లకే సరఫరా చేయాలి.

*ఓదెల ప్రభాతవార్త*



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ట్రాక్టర్ యజమానులతో, వివిధ గ్రామ ఆ పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా తహసీల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణము చేసుకునే లబ్ధిదారులకు అతి తక్కువ ధరకే ట్రిప్పు ఇసుకను 1000/చొప్పున మాత్రమే సరఫరా చేయాలని ట్రాక్టర్ యజమానులకు సూచించినారు లబ్ధిదారుల నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకోబడునని తెలిపినారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో జి తిరుపతి, ఎస్సై దికొండ రమేష్, ఎంపీ ఓ. యండి షబ్బీర్ పాష,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏసిపి తండ్రి ఐలయ్యకు నివాళులు



*ఓదెల ప్రభాతవార్త.*

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్ పల్లి గ్రామంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ తండ్రి (కీ:శే:గజ్జి ఐలయ్య) 8వ రోజు సందర్భంగా వారి ఫోటోకు పూలువేసి నివాళులర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వారి ఆత్మకుశాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరినారు ఈ కార్యక్రమంలో కొలనూరు మాజీ సర్పంచ్ సామధిల్లీ శంకర్, కొమిరే మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి కిషన్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు యాదవ్,సాతూరి రాజేశం,జంగం మధు,జంగం కొమరయ్య,గజ్జి రమేష్, మాకోటి లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఇంజనీర్ల ఆధునిక సాంకేతిక శిక్షణ ఆవిష్కరణలకు నూతన దిశ

*మంథని ప్రభాతవార్త*



మంథని జేఎన్టీయూహెచ్ టీ వర్క్స్, డ్రీమ్స్ స్టార్ట్ రైజ్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామీణ ఇంజనీర్ల ఆధునిక సాంకేతిక శిక్షణ, ఆవిష్కరణలకు నూతన దిశగా భాగస్వామ్యం కుదుర్చుకుందని జేఎన్టీయూహెచ్ వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఆటోమోటివ్ టెక్నాలజీస్, ఐఓటి, రోబోటిక్స్, ఏఐ , త్రీడీ ప్రింటింగ్, ప్రోడక్ట్ డిజైన్, ప్రోడక్ట్ డెవలప్మెంట్, తయారీ పక్రియ, డొమైన్లతో హాండ్స్ అండ్ ఎక్స్పోజర్, ప్రో టైపింగ్, ప్రాజెక్ట్ ఆదరిత అభ్యాసం ద్వారా నిమగ్నమయ్యేలా చేయడంపై కృషి చేస్తున్నామని వారు తెలిపారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలను విద్యార్థులకు కల్పించడానికి మంథని జేఎన్టీయూహెచ్ టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ రైజ్ భాగస్వామ్యం కుదుర్చుకుందని వారి తెలిపారు. క్యాంపస్ లో కేంద్రీకృత వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ళ జోగేందర్ టీ వర్క్స్ సిఈఓ, జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ ఒప్పందం కూర్చున్నారు.

## అరుదైన ఘనత సాధించిన మంథని వాసి

*మంథని ప్రభాతవార్త*



మంథని పట్టణానికి చెందిన నరెడ్ల కృష్ణ చైతన్య అరుదైన ఘనత సాధించారు. యూనివర్సిటీ ఆఫ్ పీపుల్, కాలిఫోర్నియాలోని పసాదేనాలోని విశ్వవిద్యాలయం నుండి అడ్వాన్స్ టీచింగ్ అండ్ లెర్నింగ్ లో మాస్టర్ పూర్తి చేయడానికి ఇంటర్నేషనల్ బాకలారియేట్ నుండి స్కాలర్షిప్ పొందిన రెండు తెలుగు రాష్ట్రాలలోని మొట్టమొదటి వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. మొత్తం భారతదేశం నుండి 2025 సంవత్సరానికి కేవలం ఇద్దరు మాత్రమే స్కాలర్షిప్ అందుకున్నారు. స్కాలర్షిప్ అందుకోవడం తనకు గర్వకారణంగా ఉందని ఆమె వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విద్యకు తన వంతు కృషి చేస్తానని ఆమె వివరించారు. స్కాలర్షిప్ సాధించిన నరేడ్ల కృష్ణ చైతన్యను పట్టణవాసులు, విద్యా ప్రముఖులు అభినందించారు.

## కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల

*మంథని ప్రభాతవార్త*



మంథని డివిజన్ లోనికమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల రాజును నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు శుక్రవారం జారీ అయ్యాయి. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉండి తన వంతుగా ఎన్నికల లో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యాడు. అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్ ,గుగులోతు ప్రవీణ్ కుమార్ ,పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్ ,దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య ,సిద్ధం మురళి, బి బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు తోపాట జిల్లా మార్కెటింగ్ అధికారి ,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్ గా నియమితులు కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్లో సంబరాలు చేసుకుంటున్నారు.

## దేశ వ్యాప్తంగా 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేసే దాకా సామాజిక ఉద్యమాలు

### ¿ కాంగ్రెస్ పెద్దపల్లి ఓబిసి నాయకులు తాడూరి శ్రీమన్నారాయణ

పెద్దపల్లి, ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేసే దాకా కాంగ్రెస్ పార్టీ ఆధ్వంలో సామాజిక ఉద్యమాలు నడిపించడం జరుగుతుందని కాంగ్రెస్ పెద్దపల్లి ఓబిసి నాయకులు తాడూరి శ్రీమన్నారాయణ అన్నారు. న్యూఢల్లీలో శుక్రవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భాగ్యదారి న్యాయ సమ్మేళన్‌లో తాడూరి శ్రీమన్నారాయణ నేతృత్వంలో పెద్దపల్లి నియోజక వర్గ శ్రేణులు, ఓబిసి నాయకులు ఢల్లీకి తరలివెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జితినే జితినే భాగ్య దారి ఉత్తునే ఉత్తునే ఇషా దారి అంటూ రాహుల్ గాంధీ నేతృత్వంలో సాగిన ఓబీసీ సమ్మేళనం విజయవంతమైందని తెలిపారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓబీసీలకు రిజర్వేషన్ వర్తింప చేసేలా కార్యచరణను రూపొందించచున్నట్లు శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ ఓబీసీ సమ్మేళనంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు జిల్లా ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారని తెలిపారు.

## అధికారులకు క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

. సింగరేణి ఆర్జీ 2, 3, ఎఎల్‌పి, ఓసిపి 1 అధికారుల్లో ఇంత వరకు క్వార్టర్ లేని, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి అరవింద్ రావు ఈ క్వార్టర్ కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ కౌన్సిలింగ్‌లో 26 క్వార్టర్లకు గాను 20 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సిలింగ్‌కి 20 మంది హాజరయ్యారు. అందులో 5 మంది అధికారులు క్వార్టర్లను తీసుకున్నారు.

## 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ ఉద్యోగుల పునర్నియామకానికి అంగీకారం

### డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త

సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటీ)లుగా చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. గురువారం హైదరాబాద్ విద్యానగర్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీలు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 2024 సంవత్సరం నవంబర్‌లో జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది



మార్చిలో చైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ (పా) స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షి క అంగీకారానికి వచ్చారు. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షి క ఒప్పందానికి అంగీకరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జిఎం సిపిపి ఎ.మనోహర్, జిఎం పర్సనల్ కవితా నాయుడు, హెచ్ఓడి (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వైవి.రావు పాల్గొన్నారు.

## ఆగస్టు 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి పీజీ చదివి గ్రాడ్యుయేషన్‌లో 60శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్ జిఆర్ఈజి మ్యాట్‌లలో అర్హత కలిగి ఉండడంతోపాటు పాస్పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు ఆగస్టు 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ఇద్దరు క్యాన్సర్ పేషంట్లకు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.





గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న సరస్వతి, అబ్బాస్ బి అనే ఇద్దరు క్యాన్సర్ పేషంట్లకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న జీతం కావడంతో కుటుంబ పోషణకు సరిపోవడం లేదని, చికిత్సకు అప్పులు చేశామని, మందులు కొనలేని పరిస్థితిలో ఉన్నామని నీడ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ ద్వారా సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ తాడివాక బిందుకు తెలిపారు. దీంతో సహృదయ ఫౌండేషన్ సహకారంతో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ దండే రాజు చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఇత్తినేని రవి, తాళ్లపల్లి కృష్ణ, దండు శ్రావణ్, జొన్నల శ్రీనివాస్, శ్రావణి తదితరులున్నారు.

## పేదవారి కలలను నిజంచేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*

పేదవారు ఇల్లు కట్టుకోవాలని కలలు కంటున్న కలలను నిజంచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అని కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మసూద్ అన్నారు. ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఆలింపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంళ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలింపురం మాజీ ఎంపిటీసీ మహమ్మద్ మసూద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో ఒక్కఇల్లు ఇయ్యలేదని అన్నారు. రాబోయే రోజులలో ఊళ్ళల్లో పెంకుటిన్లు, రేకుల ఇండ్లు లేకుండా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.

# ధర్మపురి వార్త

## పాఠశాల విద్యార్థులకు ఉచిత టీషర్ట్‌ల పంపిణీ

ఎండపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు గ్రామానికి చెందిన,రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ గురువారెడ్డి, అలాగే పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అలాగే మాజీ సింగిల్విండో చైర్మన్ రాజిరెడ్డి వారి సహకారంతో విద్యార్థులకు టీ షర్ట్ టై,బెల్ట్ ,విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లికార్జున్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ,మాజీ ఉప సర్పంచ్ లు వెంకటస్వామి కుమారస్వామి,మన్నె జితేందర్ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఈ ఆనంద్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ డి ఈ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఆనంద్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ఎ ఈ శరన్ తదితరులు ఉన్నారు.

## ఎనిమిదవ వార్డుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల 8వ వార్డు గణేష్ నగర్,నర్సింగ పూర్ రోడ్డు కాలని వాసులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం కలిసి 8వ వార్డు గణేష్ నగర్,నర్సింగ పూర్ రోడ్డు లో డ్రైనేజీ, సీసీ రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

¿ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
¿సాధారణ ప్రసవాలు పెరిగేలా
¿ వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి
¿వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర సత్య ప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రాసవాలు జరిపేలా చూడాలని వైద్య అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లు సమయపాలన పాటించాలి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముసుకు జైపాల్ రెడ్డి, ఆర్ ఎం ఓ లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాత వార్త:





ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్రంలో రూ. కోటి నిధులతో నిర్మించిన కేఎన్ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ ను, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన పుట్ట బంగారం మండపం, ఎస్ డి ఎఫ్ నిధులకు సంబంధించి రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన నాగమయ్య దేవాలయాన్ని వివిధ శాఖల అధికారులతో కలసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యం కోసం దేవాలయం తో పాటు పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపై.. కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం..

**పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రిపై, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. సాయంత్రం హుజురాబాద్ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, తిరుపతి, సందమల్ల బాబు, పుష్పలత భిక్షపతిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద దగ్ధం చేసారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలు వెనెక్కి తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఆ రోజుల్లో ప్రతి ఎమ్మెల్యేది మంత్రుల ఫోన్‌లు ట్యాపింగ్ చేసిన నీచ సంస్కృతి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, వారికి ఉన్న లక్షణాలను కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసారు. రాష్ట్ర మంత్రులు ఓబిసి సమావేశాలకు ఢిల్లీకి వెళ్లిన సందర్భాన్ని ఆసరాగా చేసుకుని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అనుచితంగా మాట్లడడం సిగ్గుచేటన్నారు. కౌశిక్‌రెడ్డి తన ప్రవర్తన మానుకోకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగడుగున ఎమ్మెల్యే కౌశిక్‌ను అడ్డుకుంటామని, ఎక్కడ తిరగనివ్వమని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో సిఐ కర్ణాకర్‌కు ఫిర్యాదు చేసారు.

**కమలాపూర్‌లో..**

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిత్యం వార్తల్లో ఉండేందుకు ఎదో ఒక విధంగా పాలక ప్రభుత్వంపై దుష్పచారాలు చేస్తూ, సోషల్ మీడియాలో రీల్‌లు పెడుతూ ప్రభుత్వంపై తన అక్కసును వెల్లగక్కుతున్నారని, ఆ కోణంలోనే హైద్రాబాద్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కమలాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ ఎంపిపి మాట్ల రమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కమలాపూర్ మండల కేంద్రంలో తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి సానుభూతితో గెలిచి, ఇప్పుడు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిపై తప్పుడు కూతలు కూసి, దుష్పచారం చేస్తున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని నేతలు తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీరభద్రరావుకు కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పోడేటి భిక్షపతి, తడక శ్రీకాంత్, నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓసిపి 3 బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై ప్రాజెక్ట్ కార్యాలయంలో జిఎం బి.వెంకటయ్య అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఉత్పత్తి, యంత్రాల పని తీరు, విడి భాగాలు, పని స్థలాలు, అధికంగా కురుస్తున్న వర్షాలు తదితర విషయాలపై చర్చించారు. సింగరేణి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. వర్షాలు ఎక్కువగా పడుతున్న క్రమంలో హాలేజి రోడ్ కాలువలు వర్షపు నీరు నిలువకుండా చూడాలని దిశా నిర్దేశం చేశారు. వర్షాల వల్ల ఉత్పత్తికి, రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం ఐఈ మురలీకృష్ణ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, సంక్షేమాధికారి అజీజ్ తదితరులున్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు. సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్, స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని, హై స్కూల్ లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి, అంగన్ వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని , ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు. ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టు లలో చాలా మంది వెనుకబడి ఉన్నారని , ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

